Bhavani Publication Trust
https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు
The people's Verdict
తెలుగు జాతీయ దినపత్రిక

కావలెను
ప్రజాతీర్పు
The people's Verdict
తెలుగు జాతీయ దినపత్రిక
The Largest Circulated Telugu Fortnightly
సామాజిక, రాజకీయాలపై అవగాహన ఉన్న ఉత్సహావంతులైన యువకులు జర్నలిస్టులుగా ఎదిగే గొప్ప సదావకాశం..
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల గుర్తింపు పొందిన ప్రజాతీర్పు దినపత్రికలో తెలంగాణలోని అన్ని జిల్లాల్లో పని చేయడానికి స్టాఫ్ రిపోర్టర్లు, కంట్రిబ్యూటర్లు, అడ్వర్టయిజ్‌మెంట్ మేనేజర్లు, సర్క్యులేషన్ ఇన్‌చార్జిలు కావలెను
వెంటనే కావలెను
• బ్యూరో ఇన్‌చార్జిలు • స్టాఫ్ రిపోర్టర్లు
ఆర్‌సి ఇన్‌చార్జిలు • మండల రిపోర్టర్లు
అనుభవం ఉన్న వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును
ఆసక్తి ఉన్న వారు మీ పూర్తి బయోడేటా ఈ వాట్సాప్ నంబర్‌కు పంపగలరు
8309979541, 9885353018, 9494659622

సంపుటి : 26 | సంచిక : 288 | హైదరాబాద్ | సోమవారం 31 ఆగస్టు 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-
Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR

## డ్రగ్స్ రహిత భారత్ లక్ష్యం కావాలి!

### మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పాటలు, నాటికలు రూపొందించండి

మన్ కీ బాత్‌లో ప్రధాని మోదీ

యువతకు, యూట్యూబర్లకు పిలుపు

న్యూఢిల్లీ, ఆగస్టు 30 (ప్రజాతీర్పు)



మాదకద్రవ్యాల మహమ్మారి నుంచి భారతదేశాన్ని విముక్తి చేయడానికి, యువతకు బలమైన భవిష్యత్తును నిర్మించడానికి పౌరులందరూ చేతులు కలపాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విజ్ఞప్తి చేశారు. డ్రగ్స్ బానిసత్వం కేవలం వ్యక్తిని మాత్రమే కాకుండా, మొత్తం కుటుంబాన్ని, సమాజాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. యువ సంగీతకారులు, విద్యార్థులు, నాటక బృందాలు మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించేలా పాటలు, లఘు నాటికలు వంటి సృజనాత్మక

- మిగతా 2వ పేజీలో



## రాష్ట్రానికి మూడు బుల్లెట్ ట్రైన్‌లు

### కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

అనంతగిరి, ఆగస్టు 30 (ప్రజాతీర్పు)

తెలంగాణలో రూ.80వేల కోట్లతో రైల్వే ప్రాజెక్టుల పనులు కొనసాగుతున్నాయని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన అమృత్ భారత్ పథకం కింద కొనసాగుతున్న వికారాబాద్ రైల్వే స్టేషన్ పునరాభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోదీ తెలంగాణలో 42 స్టేషన్‌లను ఏకకాలంలో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. వికారాబాద్ రైల్వే స్టేషన్‌కు రూ.24.35 కోట్లతో ప్రయాణికుల సౌకర్యార్థం ఎస్కలేటర్, లిఫ్టులు,

- మిగతా 2వ పేజీలో



# నేపాల్‌లో మృత్యు ఘోష!

## 788కి చేరిన మృతుల సంఖ్య

- ఇంకా 2,500 మందికిపైగా గల్లంతు
- రోజుకో వంద మృతదేహాలకు పైగా లభ్యం
- తొలగని బురద.. దొరకని యాత్రికుల ఆచూకీ
- తప్పిపోయిన వారి కోసం ఆరో రోజూ రెస్క్యూ
- రేయింబవళ్లూ ముమ్మరంగా సహాయక చర్యలు
- మళ్లీ విరుగుతున్న కొండచరియలు, కురుస్తున్న వర్షాలు
- ఆయా ప్రాంతాల్లో హైలర్ట్ ప్రకటించిన ఎన్డీఆర్ఆర్ఎంఏ

నేపాల్‌లో మృత్యు ఘోష వెంటాడుతోంది. చిన్నా భిన్నమైన ఇళ్లు, ప్రాజెక్టులు, వంతెనలు, రోడ్లపై పేరుకు పోయిన బురదలో కూరుకుపోయిన శవాల కోసం ఆర్థనాదాలు మిన్నంటుతున్నాయి. తమ వారు బతికున్నారో, మృతిచెం దారో, ఎక్కడ చిక్కుకున్నారో తెలియక తరలివచ్చిన ప్రజల తల్లడిల్లుతున్నారు. మరోపక్క మృతుల సంఖ్య ఆదివారం నాటికి 788కి చేరింది.



ఖాఠ్మాండు, ఆగస్టు 30

గత ఆరు రోజులుగా కొనసాగుతన్న రెస్క్యూ ఆపరేషన్ వల్ల రోజుకో వంద మృతదేహాలకు పైగా లభ్యమవుతున్నాయి. ఇంకా 2,500 మందికి పైగా గల్లంతయ్యారు. జలవిద్యుత్ ప్రాజెక్టుల్లో 537 మందికి పైగా ఆచూకీ దొరకడం లేదు. వారం రోజులవుతున్నా.. ఇంకా బురద తొలగకపో వడంతో యాత్రికుల ఆచూకీ దొరకడం లేదు. గల్లంతైన వారి కోసం తీవ్ర ప్రతికూల

- మిగతా 2వ పేజీలో



## రూ.500 కోట్ల విలువైన స్థలాన్ని రూ.87 కోట్లకే కట్టబెడతారా?

### ఆ భూమి ఆయిల్‌ఫెడ్‌కే దక్కేలా ఫ్రీహోల్డ్ హక్కులు కల్పించాలి

'అజామాబాద్' అంశంపై సీఎం రేవంత్‌కి హరీశ్‌రావు బహిరంగ లేఖ

హైదరాబాద్, ఆగస్టు 30 (ప్రజాతీర్పు)

హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్‌రోడ్స్ సమీపంలోని అజామాబాద్‌లో సుమారు రూ.500 కోట్ల విలువైన తెలంగాణ ఆయిల్‌ఫెడ్ భూమిని ప్రైవేటు వ్యక్తులకు కేవలం రూ.87 కోట్లకే రాష్ట్ర ప్రభుతం కట్టబెడుతోందని భారాస శాసనసభాపక్ష ఉపనేత హరీశ్‌రావు ఆరోపించారు. తక్షణమే ఈ అక్రమ కేటాయింపును రద్దు చేసి ఆ భూమిని ఆయిల్‌ఫెడ్‌కే దక్కేలా ఫ్రీహోల్డ్ హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. సొంత ప్రభుత్వ సంస్థ తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ ఒక ప్రైవేటు వ్యక్తికి ధారాదత్తం చేయడం

- మిగతా 2వ పేజీలో

## 30 రోజులు వీసా ఫ్రీ

### భారత పౌరులకు ఉజ్బెకిస్థాన్ ఆఫర్

ఆ దేశాధ్యక్షుడు మిర్జియోయెవ్ కానుక

ప్రధాని మోదీతో ద్వైపాక్షిక భేటీ.. కీలక ఒప్పందాలపై సంతకాలు

2030 నాటికి 5 బిలియన్ డాలర్ల వాణిజ్యమే లక్ష్యం



తాష్కెంట్, ఆగస్టు 30

భారతీయ పౌరుల కోసం ఉజ్బెకిస్థాన్ నెలపాటు (30 రోజులు) వీసా రహిత విధానాన్ని ప్రకటించింది. తద్వారా ఇరు దేశాల మధ్య వాణిజ్య, పర్యాటక సంబంధాలు బలపడతాయని ఆకాంక్షించింది. మధ్య ఆసియా పర్యటనలో భాగంగా శనివారం భారత ప్రధాని మోదీ తాష్కెంట్‌లో ఆ దేశాధ్యక్షుడు షవ్కత్ మిర్జియోయెవ్‌తో భేటీ అయ్యారు. ఇరు దేశాధినేతలు ద్వైపాక్షిక వాణిజ్య సంబంధాలపై సుదీర్ఘంగా చర్చించారు. పెట్టుబడులు, ఆవిష్కరణలు, రక్షణ వంటి అంశాలపై ప్రధానంగా చర్చించారు. పరస్పరం దీర్ఘకాలిక యురేనియం సరఫరా ఒప్పందం కుదుర్చు కున్నారు. ఒప్పందం ద్వారా భారత్ అణు శక్తి ప్రణాళికలు మరింత బలపడనున్నాయి. భవిష్యత్తులో ఇంధన భద్రతకు ఒప్పందం ఎంతగానో దోహదపడుతుంది. ఇరు దేశాల మధ్య వాణిజ్యం గతేడాది కోట్ల డాలర్లు దాటింది. చరిత్రలో ఈ మైలు రాయిని చేరుకోవడం ఇదే తొలిసారి. వాణిజ్య సంబంధాలను మరింత విస్తరించుకుని 2030 నాటికి 5 బిలియన్ డాలర్ల వాణిజ్యాన్ని అధిగమించాలనే లక్ష్యంతో ఇరు దేశాలు ముందుకు వెళ్లనున్నాయి. మరోవైపు, పట్టణాభివృద్ధి రంగంలో గుజరాత్ గిఫ్ట్ సిటీ నమూనాను అధ్యయనం చేసేందుకు ఉజ్బెకిస్థాన్ ప్రతినిధులు

- మిగతా 2వ పేజీలో

# రాజీనామా చేయిస్తారు!

## సురేఖను సామరస్యంగా ఇంటికి పంపించే యోచనలో అధిష్ఠానం!

- చిన్నారెడ్డిని రాష్ట్ర ప్రణాళికా సంఘం
- ఉపాధ్యక్ష పదవికి రాజీనామా కోరే చాన్స్
- వారంలోనే నిర్ణయం.. తద్వారా పార్టీలోని
- ఇతర నేతలకు గట్టి సంకేతాన్నిచ్చే యోచన
- నేడు అమెరికా నుంచి వేణుగోపాల్ రాక
- రేపు ఢిల్లీకి వెళ్లనున్న సీఎం రేవంత్‌రెడ్డి
- తుమ్మిడిహెట్టిపై సీడబ్ల్యూసీ భేటీలో సీఎం, ఉత్తమ్



హైదరాబాద్, ఆగస్టు 30 (ప్రజాతీర్పు)

మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డిలపై క్రమశిక్షణ చర్యలకు సంబంధించి కాంగ్రెస్ అధిష్ఠానం ఈ వారంలోనే నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా అసెంబ్లీ సమావేశాలకు ముందుగానే దీనికి ఒక ముగింపు పలకాలన్న భావనలో ఉన్నట్లు సమాచారం. కొండా సురేఖ, చిన్నారెడ్డిపై కఠినంగానే చర్యలు తీసుకుని.. క్రమశిక్షణ విషయంలో మిగిలిన నాయకులకు స్పష్టమైన సంకేతాన్నివ్వాలన్న యోచనలో అధిష్ఠానం ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అయితే కొండా సురేఖను మంత్రివర్గం నుంచి తప్పించడం కాకుండా.. మంత్రి పదవికి రాజీనామా చేయాల్సిందిగా ఆమెను కోరే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. చిన్నారెడ్డిని సైతం ప్రణాళికా సంఘం ఉపాధ్యక్ష పదవికి రాజీనామా చేయాలని కోరే అవకాశం ఉందంటున్నారు. మరోవైపు మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ చేపట్టి కొత్తవారికి అవకాశం ఇచ్చే పేరుతో కొండా సురేఖను తప్పిస్తారన్న ప్రచారం కూడా ఉంది. కానీ, క్రమశిక్షణ విషయంలో అధిష్ఠానం కఠినంగా ఉందని సంకేతాలు ఇవ్వదలచుకుంటే మాత్రం రాజీనామా కోరే అవకాశాలే ఎక్కువగా ఉంటాయని అంటున్నారు. కఠిన చర్యలు తీసుకోని పక్షంలో సీఎం రేవంత్‌రెడ్డిని, ఆయన నేతృత్వంలోని ప్రభుత్వాన్ని, కాంగ్రెస్ పార్టీని బలహీనపరిచినట్లే అవుతుందన్న భావనకు అధిష్ఠానం వచ్చినట్లు చెబుతున్నారు. ఈ విషయంలో ఉపేక్షిస్తే భవిష్యత్తులో ప్రతి చిన్న అంశానికీ పార్టీ, ప్రభుత్వ నాయకత్వాలపై విమర్శలు చేసేవారు పెరుగుతారని భావిస్తున్నట్లు పేర్కొంటున్నారు. ఉభయకుశలోపరిగా వెళ్లాలనుకుంటే మాత్రం మంత్రివర్గ

- మిగతా 2వ పేజీలో



## 1.06 కోట్ల కుటుంబాలకు సన్నబియ్యం

### ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

బోనకల్లు, ఆగస్టు 30 (ప్రజాతీర్పు)

రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం 1.06 కోట్ల పేద కుటుంబాలకు తెల్లరేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేస్తోందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఆదివారం ఆయన మధిర నియోజకవర్గంలోని బోనకల్లు, చింతకాని మండలాల్లో రూ.131 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 53 లక్షల కుటుంబాలకు గృహజ్యోతి ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నట్లు వివరించారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిధి రూ.10 లక్షలకు పెంపు, నిరుపేదలకు 7 లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. నిరుద్యోగ యువతకు తొలి ఏడాదిలోనే 70 వేలకు పైగా నియామక పత్రాలు పంపిణీ చేసినట్లు వివరించారు. గత ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిన రూ.వేల కోట్ల బకాయిలను చెల్లించినట్లు పేర్కొన్నారు. విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యం: రాష్ట్రంలో విద్య, వైద్యం, రహదారుల అభివృద్ధికి

- మిగతా 2వ పేజీలో

# నేపాల్‌లో మృత్యు ఘోష!

(మొదటి పేజీ తరువాయి)

పరిస్థితుల మధ్య 20 వేల భద్రతా సిబ్బందితో వరద ప్రభావిత ప్రాంతాల్లో, సొరంగాల్లో సహాయక చర్యలు ముమ్మరంగా రేయింబవళ్లూ కొనసాగు తున్నాయి. మరోపక్క భోటేకోశి నదిలో మళ్లీ నీటిమట్టం పెరుగుతుండడం, త్రిశూలి నది ఉప్పొంగుతుండడం, మళ్లీ కొండచరియలు విరుగుతుండడం, వర్షాలు కురుస్తుండడంతో ఆయా ప్రాంతాల్లో హైఅలర్ట్ ప్రకటించారు. మళ్లీ వరద ముప్పు ఉందని, ప్రజలు, రెస్క్యూ సిబ్బందితో సహా అందరూ అప్రమత్తంగా ఉండాల ని జాతీయ విపత్తు ప్రమాద తగ్గింపు, నిర్వహణ అథారిటీ (ఎన్డీఆర్ఆర్ఎంఏ) కోరింది. ఈ నెల 26న నేపాల్‌లో ఆకస్మిక వరదలు సంభ వించి, దేశాన్ని అతలాకుతలం చేసిన విషయం తెలిసిందే. నేపాల్‌లో విపత్తు తర్వాత 320 మంది విదేశీయులతో సహా మొత్తం 2,502 మంది గల్లంతయ్యారు. ఇందులో 275 మందికి పైగా భారతీయులు, 128 మంది భారత సంతతికి చెందిన వారి ఆచూకీ తెలియకుండా పోయింది. మరో 108 మందిని రక్షించారని న్యూఢిల్లీలోని విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. నేపాల్ విద్యా మంత్రిత్వ శాఖ విడుదల చేసిన ప్రాథమిక సమాచారం ప్రకారం,



గల్లంతైన వారిలో వరద ప్రభావిత మూడు జిల్లాల్లోని వివిధ పాఠశాలలకు చెందిన 238 మంది విద్యార్థులు, 18 మంది ఉపాధ్యాయులు కూడా ఉన్నారు. వరద ప్రభావిత రసువా, నువాకోట్ జిల్లాల్లోని తొమ్మిది జలవిద్యుత్ ప్రాజెక్టులలో 537 మంది కార్మికులు, ఉద్యోగుల ఆచూకీ గల్లంతైంది. ఈ ప్రాజెక్టులలో 898 మంది కార్మికులు, ఉద్యోగులతో సంబంధాలు తెగిపోయిన ట్లు ప్రాథమికంగా పేర్కొంది. వారిలో 361 మందిని రక్షించగా, 537 మంది ఆచూకీ ఇంకా తెలియలేదు.

చైనా వైపు కూడా 16 మంది మరణించగా, 546 మంది గల్లంత య్యారు. అక్కడ సహాయక చర్యలు పూర్తి వేగంతో కొనసాగుతున్నాయి. టిబెట్‌లో గల్లంతైన వారిలో 23 దేశాలకు చెందిన 261 మంది విదేశీయులు ఉన్నారు. వీరిలో 49 మంది భారతీయులు కూడా ఉన్నారు. ఆదివారం సాయంత్రం వరకు, ఒక్క చిటవాన్ జిల్లా నుంచే 264 మృతదేహాలు లభ్యమయ్యాయి. ఆ తర్వాత తూర్పు నవల్పరాసి లో 194, పశ్చిమ నవల్పరాసిలో 100 మృతదేహాలు లభించాయి.

గోర్ఖా, ధాడింగ్, నువాకోట్, తనాహు, రసువా అనే మరో ఐదు జిల్లాల నుంచి కూడా మరిన్ని మృతదేహా లు లభించాయని అధికారులు తెలిపారు. ఇప్పటివరకు లభ్యమైన మృతదేహాలలో కేవలం 17 మాత్రమే గుర్తించామని, చట్టపరమైన ప్రక్రియ లు పూర్తి చేసిన తర్వాత ఇప్పటివరకు 96 మృతదేహాలకు అంత్య క్రియలు నిర్వహించినట్లు భాగమతి ప్రావిన్స్ పోలీస్ కార్యాలయ ప్రతినిధి రాజేంద్ర ప్రసాద్ ధమాలా చెప్పారు. ఖననానికి ముందు మృతదేహాల నుంచి డీఎన్ఏ నమూనాలను సేకరించి భద్రపరిచామని చెప్పారు.

భారత్ నుంచి 18 మంది ఫోరెన్సిక్ నిపుణుల బృందం నేపాల్‌కు చేరుకుందని నేపాల్ అధికారి స్పష్టం చేశారు. తమ బంధువుల కోసం వెతుకుతున్న ప్రజలు భారీ సంఖ్యలో తరలివస్తున్నారు. దీంతో నేపాల్ ఆసుపత్రులలో తమతమ వారి మృతదేహాలే వని వెతుకుతూ.. కన్నీటిపర్యంతం అవుతున్నారు.

### 20 వేల మంది భద్రతా సిబ్బందితో ఆపరేషన్

నేపాల్ ప్రభుత్వం గాలింపు, సహాయక చర్యల కోసం దాదాపు 20,000 మంది భద్ర తా సిబ్బందిని మోహరించింది. మరోవైపు చిక్కుకు పోయిన ప్రజలను సురక్షిత ప్రాంతాల కు తరలించడానికి హెలికాప్టర్లు పదేపదే గస్తీ కాస్తున్నాయి. దెబ్బతిన్న మౌలిక సదుపాయాలు,

కఠినమైన భూభాగం, ప్రతికూల వాతావరణం కారణంగా సహాయక చర్యలకు తీవ్ర ఆటంకం ఏర్పడుతోంది. దీంతో నేపాల్.. భారతదేశం, చైనా, ఇతర దేశాల నుంచి ప్రత్యేక సహాయం కోరింది. సహాయక బృందాలు రేయింబవళ్లు పనిచేస్తున్నాయని, సొరంగం వద్ద ఆపరేషన్లు ఒక కీలకమైన పురోగతికి చేరాయని సైనిక అధికారులు తెలిపారు.



## సైప్రస్‌లో పడవ బోల్తా

సైప్రస్‌లోని కైరేనియా(గిర్నె) నుంచి తుర్కియేలోని టౌకుకు ప్రయాణిస్తున్న పడవ ఆదివారం బోల్తా పడింది. ఈ ప్రమాదంలో పడవలో ఉన్న 258 ప్రయాణికుల్లో 159 మందిని విపత్తు సహాయక బృందాలు రక్షించినట్టు కైరేనియా మేయర్ మురత్ సెంకుల్ తెలిపారు. కైరేనియా నుంచి బయల్దేరిన కొద్ది సేపటికే నాలుగు మైళ్ల దూరంలో పడవ బోల్తా పడిందని సైప్రస్ మెయిల్ తెలిపింది. తీర గస్తీ నౌకలు, హెలికాప్టర్లు, పడవలతో గల్లంతైన వారి కోసం గాలింపు చేపట్టారు. ప్రమాదానికి సంబంధించినదిగా చెప్తున్న ఓ వీడియోలో అల్లకల్లోలంగా ఉన్న నీటిలో పడవ ఒక పక్కకు ఒరిగినట్టు కనిపించింది.

## నీట్–పీజీలోనూ గందరగోళం

దేశంలో పరీక్షల నిర్వహణపై నిరసనలు వెల్లువెత్తుతున్నా పరిస్థితిలో మార్పు కనిపించడం లేదు. తాజాగా వైద్య విద్యలో పోస్ట్‌గ్రాడ్యుయేషన్‌లో ప్రవేశం కోసం ఆదివారం నిర్వహించిన నీట్–పీజీ 2026 నిర్వహణలోనూ తీవ్ర గందరగోళం నెలకొంది. రాజస్థాన్‌లోని జైపూర్ సీతాపుర ప్రాంత సెంటర్ అభ్యర్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఉదయం 9 నుంచి 12 గంటల వరకు నిర్వహించిన ఈ కంప్యూటర్ ఆధారిత పరీక్షలో ప్రతి 10, 15 నిమిషాలకోసారి విద్యుత్తు, సర్వర్‌ల్లో ఇబ్బందుల కారణంగా అభ్యర్థులు సరిగ్గా పరీక్ష రాయలేక పోయారు. ఇలా మూడు గంటల పాటు ఇబ్బందులు కొనసాగాయి. దీంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పరీక్ష సెంటర్ బయట ఆందోళనకు దిగారు. తీవ్ర పోటీ ఉండే ఈ పరీక్షలో ఒక్క మార్కు తేడా వచ్చినా అభ్యర్థుల జాతకాలు గల్లంతవుతాయని, అలాంటిది నిర్దేశిత మూడు గంటల్లో ఎన్నో నిమిషాలు సమయం వృథా కావడంతో పరీక్ష సరిగ్గా రాయలేకపోయామని పలువురు అభ్యర్థులు వాపోయారు. అంతేకాకుండా పరీక్ష సెంటర్‌లో కనీస సదుపాయాలు కూడా కల్పించలేదని ఆరోపించారు. కాగా, విద్యార్థుల ఆందోళనపై స్పందించిన నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్ సీతాపుర ఐనాన్ డిజిటల్ జోన్ ఐడీజడ్‌లోని రెండు పరీక్ష సెంటర్లలో సాంకేతిక సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొన్న అభ్యర్థులకు మాత్రం సెప్టెంబర్ 5న పునః పరీక్ష నిర్వహిస్తామని తెలిపింది.

# మసకబారుతున్న భారత్ ఇమేజ్!

మోదీ పాలనలో అంతర్జాతీయంగా భారత్ ప్రతిష్ఠ మసకబారుతున్నది. చాలా దేశాల్లో ప్రజలు భారత్ అంటే వ్యతిరేకతను కనబరుస్తున్నారు. ప్యూ రిసెర్చ్ సెంటర్ నిర్వహించిన తాజా సర్వేతో ఈ విషయం స్పష్టవుతున్నది. ఈ ఏడాది ఫిబ్రవరి 9 నుంచి మే 13 మధ్య 36 దేశాల్లో 42,092 మందిని సర్వే చేయగా సగటున 45 శాతం మంది భారత్‌పై అనుకూల, 41 శాతం మంది ప్రతికూల అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రధానంగా అమెరికాలో



భారత్‌కు అనుకూలంగా ఉన్న అభిప్రాయం గత కొన్నేండ్లతో పోలిస్తే తగ్గినట్టు సర్వే తెలిపింది. 45 శాతం మంది అమెరికన్లు భారత్‌ను సానుకూలంగా చూడగా 50 శాతం మంది ప్రతికూల అభిప్రాయం వ్యక్తం చేశారు. 2023లో భారత్‌పై అనుకూల అభిప్రాయం 51 శాతం ఉండగా, తాజా సర్వేలో అది 45 శాతానికి పడిపోయింది. వృద్ధులతో పోలిస్తే యువ అమెరికన్లు భారత్‌పై మరింత విమర్శనాత్మకంగా ఉన్నారు. 65 ఏండ్లు అంతకంటే ఎక్కువ వయసున్న అమెరికన్లలో సగం (50%) మంది భారత్‌ను అనుకూలంగా చూస్తున్నారు. దీనికి విరుద్ధంగా 18 నుంచి 29 ఏండ్ల యువతలో 56% మంది భారత్‌పై ప్రతికూల అభిప్రాయం వ్యక్తం చేశారు.

### ఆసియా దేశాల్లో భిన్నాభిప్రాయాలు

బంగ్లాదేశ్‌లో కూడా భారత్‌పై అనుకూల అభిప్రాయం తగ్గినట్టు సర్వే వెల్లడించింది. భారత్‌ను అనుకూలంగా చూసేవారి శాతం 57 నుంచి 42కు తగ్గింది. పాకిస్థాన్‌లో కేవలం 7 శాతం మంది మాత్రమే భారత్‌పై అనుకూల అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆసియా దేశాల్లో భారత్‌పై అభిప్రాయాలు భిన్నంగా ఉన్నాయి. జపాన్, థాయ్‌లాండ్‌లో 55 శాతం మంది భారత్‌ను అనుకూలంగా చూశారు. సింగపూర్‌లో 51 శాతం, ఇండోనేషియాలో 50, ఫిలిప్పీన్స్‌లో 49, దక్షిణకొరియాలో 44 శాతం మంది భారత్‌కు అనుకూలంగా ఉన్నారు. తుర్కియేలో 72% మంది భారత్‌ను ప్రతికూలంగా చూస్తుండగా కేవలం 15% మంది మాత్రమే అనుకూలంగా ఉన్నారు. ఇక 60% మంది ఇజ్రాయెల్ ప్రజలు భారత్‌పై సానుకూల అభిప్రాయం కలిగి ఉన్నారు. భారత్‌పై అత్యంత సానుకూల అభిప్రాయం(79 శాతం) శ్రీలంకలో నమోదైంది. బ్రిటన్‌లో 71 శాతం, కెన్యాలో 71 శాతం, జర్మనీలో 63, ఇటలీలో 56, జపాన్‌లో 55 శాతం మంది భారత్‌ను అనుకూలంగా చూశారు.

### రాజకీయ, సామాజిక కారణాలతో..

భారత్ ఆర్థిక వృద్ధి, దౌత్య సంబంధాలు, ప్రపంచ వ్యవహారాల్లో పెరుగుతున్న పాత్ర కారణంగా అనేక దేశాల్లో గుర్తింపు పొందుతున్నది. అయితే కొన్ని దేశాల్లో రాజకీయ, సామాజిక కారణాల వల్ల ప్రతికూల అభిప్రాయాలు కూడా పెరుగుతున్నాయి. ప్యూ రిసెర్చ్ సర్వే ప్రకారం.. భారత్ ప్రపంచ ప్రతిష్ఠ ఒకే దిశలో కాకుండా కొన్ని ప్రాంతాల్లో బలపడుతూ, మరికొన్ని ప్రాంతాల్లో సవాళ్లను ఎదుర్కొంటూ కనిపిస్తున్నది. బ్రిటన్, జర్మనీ వంటి యూరోపియన్ దేశాలను విజయవంతంగా ఆకర్షిస్తున్నప్పటికీ, అత్యంత కీలకమైన భాగస్వామి దేశమైన అమెరికాలో తీవ్రమైన ప్రజాభిప్రాయ సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నది. 18–29 ఏండ్ల వయస్సు గల యువ అమెరికన్లు భారత్‌పై విమర్శనాత్మకంగా ఉండటం ద్వైపాక్షిక సంబంధాలకు భవిష్యత్తులో తీవ్ర సవాలుగా మారే అవకాశం ఉన్నది.

### మోదీ సర్కార్ వైఫల్యమే

అంతర్జాతీయంగా భారత ప్రతిష్ఠ దిగజారడానికి మోదీ సర్కార్ దౌత్య వైఫల్యమే కారణమని విశ్లేషకులు, నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. మిత్రదేశాలు కూడా భారత్‌కు క్రమంగా దూరమవుతున్నాయని వారు ఎత్తిచూపుతున్నారు. అమెరికాతో సంబంధాలు కూడా క్షీణించాయని గుర్తు చేస్తున్నారు. బంగ్లాదేశ్ వంటి పొరుగు దేశాలతోనూ సంబంధాలు దిగజారడాన్ని ప్రస్తావించారు. ప్రధాని మోదీ విస్తృతంగా విదేశీ పర్యటనలు చేస్తున్నా దౌత్య సంబంధాలు మాత్రం అంతంతమాత్రంగానే ఉన్నాయని నెటిజన్లు విమర్శిస్తున్నారు.

# డ్రగ్స్ రహిత భారత్ లక్ష్యం కావాలి!

(మొదటి పేజీ తరువాయి)

కంటెంట్ రూపొందించాలని యువతకు, యూట్యూబర్లను కోరారు. 'నషా ముక్త్ భారత్ అభియాన్' హ్యాష్‌ట్యాగ్‌ను వైరల్ చేయాలని పేర్కొన్నారు. ఆదివారం తన నెలవారీ రేడియో ప్రసంగమైన 137వ 'మన్ కీ బాత్'లో మోదీ మాట్లాడారు. 'అభివృద్ధి చెందిన భారత దేశం కోసం మాదకద్రవ్య రహిత యువత' ప్రచారం దేశవ్యాప్తంగా ఊపందుకుంటోందని స్పష్టం చేశారు. మాదక ద్రవ్య రహిత యువత, మాదకద్రవ్య రహిత భారతదేశమే దీని లక్ష్యమని పేర్కొన్నారు. మాదకద్రవ్య రహిత భారతదేశాన్ని, మన యువతకు బలమైన భవిష్యత్తును నిర్మించడానికి మనమందరం ఏకమవుదాం అని స్పష్టం చేశారు. 'నషా ముక్త్ భారత్ అభియాన్' (ఎన్ఎంబీఏ) ద్వారా మాదకద్రవ్య రహిత భారతదేశ సాధన కార్యక్రమాన్ని మాదకద్రవ్యాల డిమాండ్ తగ్గింపు జాతీయ కార్యాచరణ ప్రణాళిక (ఎన్ఏఊడడీఆర్) కింద 2020 ఆగస్టు 15న ప్రభుత్వం ప్రారంభించింది. ఈ కార్యక్రమం మాదకద్రవ్యాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా దేశవ్యాప్త ఉద్యమాన్ని ప్రోత్సహించాలన్నారు. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా సోషల్ మీడియాలో అవగాహన కల్పించాలని కంటెంట్ క్రియేటర్లకు, యూట్యూబ్‌కు సూచించారు. కంటెం ట్ క్రియేటర్లు భారత్‌లోని వివిధ బాషలలో అవగాహన వీడియోలను తయారు చేయాలని, 'నషా ముక్త్ భారత్ అభియాన్' హ్యాష్‌ట్యాగ్‌ను వైరల్ చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే వీధి వ్యాపారుల సంక్షేమ పథకమైన పీఎం స్వనిధి యోజనను ప్రస్తావిస్తూ, ఈ పథకం లక్షలాది మంది మహిళా వీధి వ్యాపారులకు తమ వ్యాపారాలను విస్తరించుకోవడానికి, ఆదాయాలను పెంచుకోవడానికి, వారి కుటుంబాలకు మెరుగైన భవిష్యత్తును నిర్మించుకోవడానికి సహాయపడుతోందని ప్రధానమంత్రి అన్నారు. 'పీఎం స్వనిధి పథకం' ద్వారా లక్షలాది మంది తల్లులు, సోదరీమణులు కొత్త బలాన్ని పొందుతున్నారని, అయితే 'మహిళా సాధికారత'కు సంబంధించిన ఈ అంశంపై జరగాల్సినంత చర్చ జరగడం లేదని ప్రధాని తెలిపారు. 'పీఎం స్వనిధి పథకం' లబ్ధిదారులలో దాదాపు 46 శాతం మంది మహిళలే ఉన్నారు. అంటే, దేశవ్యాప్తంగా సుమారు 35 లక్షల మంది మహిళలు తమ వ్యాపారాలను అభివృద్ధి చేసుకోవడానికి ఈ పథకంతో అనుసంధానం అవుతున్నారని పేర్కొన్నారు.





## 30 రోజులు వీసా ఫ్రీ

(మొదటి పేజీ తరువాయి)

సిద్ధమయ్యారు. భేటీ అనంతరం మోదీ ఉజ్బెకిస్థాన్ విదేశీ ప్రతినిధులకు అందించే 'ఒలియ్ దరాజాలి దోస్లిక్' పురస్కారాన్ని అందుకున్నారు. ఈ పర్యటన ముగిసిన తరువాత మోదీ కిర్గిజిస్తాన్ చేరుకున్నారు. ఆదివారం బిష్కెక్ నగరంలో జరుగనున్న ఎస్సీఓ సదస్సుకు ప్రాతినిధ్యం వహించనున్నారు.

## రూ.500 కోట్ల విలువైన స్థలాన్ని రూ.87 కోట్లకే కట్టబెడతారా?

(మొదటి పేజీ తరువాయి)

వెనక ఉన్న కుంభకోణం ఏమిటని ప్రశ్నించారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఆదివారం హరీశ్‌రావు బహిరంగ లేఖ రాశారు. "కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత విలువైన భూములను కారుచౌకగా ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేస్తోంది. అజామాబాద్ పారిశ్రామికవాడలో ఉన్న 17,261 గజాల భూమి(3 ఎకరాల 23 గుంటలు) ఏడు దశాబ్దాల నాటిది. 1954లో ఆయిల్ మిల్లు నడపడం కోసం ఈ స్థలాన్ని ప్రైవేటు సంస్థకు లీజుకు ఇచ్చారు. వారు నిబంధనలను తుంగలో తొక్కడంతో 1974లో అప్పటి ప్రభుత్వం లీజును రద్దు చేసింది. తర్వాత సుప్రీంకోర్టుకు వెళ్లిన ఆ ప్రైవేటు సంస్థకు 1,277 గజాల భూమి మాత్రమే దక్కింది. మిగిలిన 15,984 గజాల భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుని 1991లో జీవో నంబరు 93 ద్వారా ఆయిల్‌ఫెడ్ సంస్థకు అప్పగించింది. దశాబ్దాలుగా న్యాయపోరాటం చేసి దక్కించుకున్న ప్రభుత్వ ఆస్తిని రాత్రికి రాత్రే ప్రైవేటు వ్యక్తుల పరం చేయడానికి ప్రభుత్వానికి ఉన్న ఆసక్తి ఏమిటో బయటపెట్టాలి. ఇదే భూమిని ఫ్రీహోల్డ్ హక్కుల కోసం రూ.87 కోట్లను ప్రభుత్వానికి చెల్లించడానికి ఆయిల్‌ఫెడ్ సంస్థ ఎప్పుడో సిద్ధపడింది" అని హరీశ్‌రావు లేఖలో పేర్కొన్నారు.

## రాష్ట్రానికి మూడు బుల్లెట్ ట్రైన్‌లు

(మొదటి పేజీ తరువాయి)

ఆధునిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ రూ.720 కోట్లతో ఆధునీకరణ పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. రైల్వే ప్రమాదాల నివారణకు రాష్ట్రాన్ని పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసి కవచ్ టెక్నాలజీని అమలు చేస్తున్నారన్నారు. స్వదేశీ టెక్నాలజీతో ఐదు వందేభారత్ రైళ్లను ప్రారంభించుకున్నామని, ప్రయాణికులు పూర్తిస్థాయిలో ఆదరిస్తున్నారన్నారు. రూ.5లక్షల కోట్ల వ్యయంతో రాష్ట్రంలో మూడు బుల్లెట్ ట్రైన్‌లు పురుడు పోసుకుంటున్నాయన్నారు. అభివృద్ధి చెందిన రాష్ట్రాలలో తెలంగాణ అగ్రభాగాన ఉండబోతుందన్నారు. ఈ ఏడాది చివరి నాటికి వికారాబాద్ రైల్వే పునర్నిర్మాణ పనులను పూర్తి చేస్తామన్నారు. బీజాపూర్ హైవే పనులు వేగిరం చేసి త్వరితగతిన పూర్తి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, రైల్వే డీఆర్ఎం డాక్టర్ ఆర్.గోపాలకృష్ణన్, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, కలెక్టర్ దీపక్‌తివారి, అడిషనల్ ఎస్పీ రాజేశ్ మీనా తదితరులు పాల్గొన్నారు.

### నేషనల్ హైవే ఇన్ని వంకర్లా?: కిషన్‌రెడ్డి

చేవెళ్ల: 'నేషనల్ హైవే అంటే నేరుగా ఉండాలి.. ఇన్ని వంకర్లతో రోడ్డు వేయడం ఏమిటి.. హైవే పక్కన సర్వీస్ రోడ్డు వేయకపోతే రైతులు ఎలా వెళ్తారు.. ఎవరు ఇలా డిజైన్ చేసింది'అంటూ హైవే అధికారులపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అసహనం వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల పరిధిలోని మల్కాపూర్ వద్ద ఆదివారం హైదరాబాద్‌బీజాపూర్ హైవే రోడ్డు పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా నేషనల్ హైవే అధికారులతో మాట్లాడారు.

పనులు ఎందుకు ఆలస్యం అవుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాత రహదారిలో ఎన్ని వంకర్లు ఉన్నాయో కొత్త దారి నిర్మాణంలోనూ అదే తరహా వంకర్లు ఉండటం ఏమిటని ప్రశ్నించారు. ఇన్ని మలుపులుంటే ప్రమాదాలు జరగవా? అని నిలదీశారు. రోడ్డు పక్కన మర్రిచెట్ల కోసం ఇలా జరిగిందని అధికారులు సమాధానం చెప్పేందుకు ప్రయత్నించారు. చెట్లపేరుతో రోడ్డు వంకర్లు, సర్వీస్ రోడ్డు లేకుండా చేయడమేమిటని కిషన్‌రెడ్డి మండిపడ్డారు. దీనిపై అధికారులతో సమీక్షిస్తానని అధికారులంతా తరువాత కలవాలన్నారు.

## రాజీనామా చేయిస్తారు!

(మొదటి పేజీ తరువాయి)

పునర్వ్యవస్థీకరణ పేరుతో పక్కన పెట్టే అవకాశం ఉందంటున్నారు.

### ఢిల్లీకి వెళ్లనున్న కీలక నేతలు..

సీఎం రేవంత్‌రెడ్డి సోమవారం రాత్రి లేదా మంగళవారం ఉదయం ఢిల్లీకి వెళ్లనున్నట్లు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణానికి సంబంధించి సెప్టెంబరు 1న ఢిల్లీలో కేంద్ర జలవనరుల సంఘం(సీడబ్ల్యూసీ) చైర్మన్ అధ్యక్షతన జరగనున్న సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొంటారని పేర్కొంటున్నారు. సీఎంతోపాటు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కూడా ఢిల్లీకి వెళుతున్నారు. అలాగే మాజీ ఎంపీ కేవీపీ రాంచందర్‌రావు ఆద్వర్యంలో సెప్టెంబరు 2న జరగనున్న వైఎస్సార్ అవార్డు ప్రదాన కార్యక్రమంలో పాల్గొనేందుకు డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్ కూడా ఢిల్లీకి వెళుతున్నారు. మరోవైపు ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న ఏఐసీసీ సంస్థాగత వ్యవహారాల ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ సోమవారం రాత్రి ఢిల్లీకి చేరుకోనున్నారు. రాష్ట్ర కాంగ్రెస్ కీలక నాయకత్వం ఢిల్లీలోనే అందుబాటులో ఉండనున్న నేపథ్యంలో కొండా సురేఖ, చిన్నారెడ్డిలపై క్రమశిక్షణ చర్యలకు సంబంధించి.. కేసీ వేణుగోపాల్ వారి అభిప్రాయం తీసుకునే అవకాశం ఉందని పార్టీ వర్గాలు అంటున్నాయి. అధిష్ఠానం పెద్దలతోనూ చర్చించి.. తెలంగాణ అసెంబ్లీ సమావేశాల ప్రారంభంలోగానే ఒక నిర్ణయం తీసుకునే అవకాశం ఉందంటున్నారు. అయితే.. అసెంబ్లీ సమావేశాలకు ముందు మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణకు తెరలేపితే.. అది కొత్త వివాదాలకు దారి తీస్తుందన్న అనుమానాలూ వ్యక్తమవుతున్నాయి. ఏదేమైనా వారంలోపే ఈ అంశానికి ఫుల్‌స్టాప్ పెట్టాలన్న ఆలోచనతో అధిష్ఠానం ఉన్నట్లు తెలుస్తోంది.

## 1.06 కోట్ల కుటుంబాలకు సన్నబియ్యం

(మొదటి పేజీ తరువాయి)

అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు భట్టి వివరించారు. విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేస్తూ పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించే లక్ష్యంతో 100 ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాలల్ని మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. ఒక్కో పాఠశాలని 25 ఎకరాల్లో రూ.200 కోట్లతో నిర్మిస్తున్నట్లు వివరించారు. మరో 100 తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల మంజూరు చేశామని, 27 లక్షల మంది విద్యార్థులకు ఉదయం అల్పాహార కార్యక్రమాన్ని, ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని విస్తరించినట్లు తెలిపారు. ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించేందుకు అత్యాధునిక ఆసుపత్రుల్ని అందుబాటులోకి తెస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో రహదారి నెట్‌వర్క్ బలోపేతానికి రూ.90 వేల కోట్లతో ప్రణాళికలు అమలు చేస్తున్నట్లు వివరించారు. గ్రామీణ ప్రాంతంలో రహదారుల నిర్మాణానికి మరో రూ.30 వేల కోట్లు వెచ్చిస్తున్నట్లు తెలిపారు. ఆయన వెంట కలెక్టర్ దివాకర, సీపీ సునీల్‌దత్, సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్ ఉన్నారు.



## మన్ కి బాత్ ప్రసంగం వీక్షించిన కేంద్ర మంత్రి బండి

**కరీంనగర్ టౌన్, ఆగస్టు 30 (ప్రజా తీర్పు):**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన 137వ రేడియో కార్యక్రమం 'మన్ కీ బాత్ ప్రసంగాన్ని ఆదివారం కరీంనగర్ లో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నివాసంలో వీక్షించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ గృహంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కరీంనగర్ నగరపాలక సంస్థ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్, యాదగిరి సునీల్ రావు, బీజేపీ జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం, మాజీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డితో పాటు పలువురు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.




## వ్యక్తిగత దూషణలకు దిగడం మంచిది కాదు

### సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

**కరీంనగర్ టౌన్, ఆగస్టు 30 (ప్రజా తీర్పు)**

క్షేత్ర స్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పాలకవర్గం సమావేశంలో చర్చించి పరిష్కార మార్గానికి ప్రయత్నం చేయాలేగానీ మాజీ మేయర్లుగా పని చేసిన వాళ్లే వ్యక్తిగత దూషణలకు దిగడం మంచిది కాదని సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి తెలిపారు. ఆదివారం మార్కెట్ రోడ్డు వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద కూరుకుపోయిన డ్రైనేజీని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీజేపీ మున్సిపల్ ఎన్నికల్లో కేంద్రం నుండి నిధుల వరద తీసుకువచ్చి నగరాన్ని అద్భుతంగా తీర్చిదిద్దుతామని ఓట్లు దండుకొని ఇప్పుడు క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గాలికి వదిలేసి వ్యక్తిగత దూషణలకు దిగుతున్నారని అన్నారు. నగర అభివృద్ధిపై వీరికి చిత్తశుద్ధి లేదని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను రాష్ట్ర ప్రభుత్వ వాటాను కేంద్రం నుండి తీసుకువచ్చినట్టు ప్రజలకు భ్రమలు కల్పించే ప్రయత్నం చేస్తున్నారని ప్రజలు అన్నీ గమనిస్తున్నారని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఆధిపత్య పోరుపై ఉన్న శ్రద్ధ ప్రజా సమస్యలు పరిష్కరించడంలో లేదని, ఇప్పటికైనా కేంద్రం నుండి నగర అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజీ, నిరుద్యోగ యువతకు ఏదైనా ప్రాజెక్ట్ తీసుకురావడానికి కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ కృషి చేయాలని నరేందర్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## కరీంనగర్ అభివృద్ధికి నిరంతరం కృషి

### మాజీ మంత్రి గంగుల కమలాకర్

**కరీంనగర్ టౌన్, ఆగస్టు 30 (ప్రజా తీర్పు)**

కరీంనగర్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తెలిపారు. నగరంలోని 58వ డివిజన్ టవర్ సర్కిల్ వినాయక మందిరం ప్రాంతంతో పాటు పలు కాలనీల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ పరిశీలించారు. అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ ఫండ్ నిధులు 50 లక్షలతో చేపట్టిన ఎస్డబ్ల్యూజీ ఆర్సీసీ పైప్లైన్, సీసీ రోడ్డు నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అధికారులకు, కాంట్రాక్టర్కు దిశానిర్దేశం చేశారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా చేపట్టిన ఈ పనులను ఎట్టి పరిస్థితుల్లోనూ నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని స్పష్టం చేశారు. త్వరితగతిన పనులు పూర్తి చేసి కాలనీ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. పనుల పరిశీలనకు ముందు నాయకులు డివిజన్లోని వరసిద్ధి వినాయక స్వామి ఆలయాన్ని సందర్శించారు. గణపతి భగవానుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగర బీఆర్ఎస్ అధ్యక్షులు చల్ల హరిశంకర్, మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మెన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, నాయకులు సోహన్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా మత్తు టాబ్లెట్ల విక్రయం

### మెడికల్ షాపుపై డ్రగ్ ఇన్స్పెక్టర్ తనిఖీలు.. షాపు సీజ్

**కరీంనగర్ టౌన్, ఆగస్టు 30 (ప్రజా తీర్పు)**

కరీంనగర్ రూరల్ పోలీసులు డ్రగ్స్, హాష్ ఆయిల్, గంజాయిని స్వాధీనం చేసుకుని తొమ్మిది మందిని అరెస్టు చేసిన విషయం విదితమే. విచారణలో నిందితుల్లో ఒకరైన నితిన్ తనకు ఉన్న పరిచయాన్ని ఉపయోగించుకుని, ఎలాంటి డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా టపాల్-50 తదితర మత్తు టాబ్లెట్లను అధిక ధరలకు కొమ్మ రాము వద్ద నుంచి కొనుగోలు చేసినట్లు విచారణలో వెల్లడైంది. అనంతరం నితిన్ తో పాటు మరో ఎనిమిది మంది కలిసి ఆ టాబ్లెట్లను నీటిలో కరిగించి, సిరింజీల ద్వారా తమ శరీరంలోని నరాల్లోకి ఎక్కించుకుని మత్తుకు అలవాటు పడినట్లు విచారణలో వెల్లడించారు. అట్టి 9 మందిని కరీంనగర్ రూరల్ పోలీసులు అరెస్టు చేసి జైలుకు పంపించారు. కరీంనగర్ రూరల్ పోలీసులు మెడికల్ షాపును తనిఖీ చేయాలని కోరుతూ కరీంనగర్ డ్రగ్ ఇన్స్పెక్టర్కు లేఖ పంపించారు. దీంతో డ్రగ్ ఇన్స్పెక్టర్ శ్రావణ్ కుమార్ ఆరోగ్య ఫార్మసీ మెడికల్ షాపును తనిఖీ చేశారు. తనిఖీలో డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు విక్రయించడం, సంబంధిత వివరాలను రిజిస్టర్లలో సక్రమంగా నమోదు చేయకపోవడం వంటి అంశాలను గుర్తించారు. అనంతరం నిబంధనల ప్రకారం మెడికల్ షాపును సీజ్ చేశారు. ఈ క్రమంలో మెడికల్ షాపు యజమాని కొమ్మ రామును కరీంనగర్ రూరల్ పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించారు.

# ఇక చర్చలు లేవు.. సమరమే!

- పీఆర్సీ--ఓపీఎస్ అమలే లక్ష్యం.. ఈసారి డూ ఆర్ డై
- సెప్టెంబర్ 1 పెన్షన్ విద్రోహ దినం, సెప్టెంబర్ 10 చలో హైదరాబాద్ విజయవంతానికి ఉద్యోగుల ఐక్య సన్నాహాలు

**ఇమ్రాన్ జోఫ్రా, ఆగస్టు 30 (ప్రజాతీర్పు)**



కరీంనగర్: మూడు సంవత్సరాలుగా వినతులు, విన్నపాలు, చర్చల ద్వారా ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా ఆశించిన స్థాయిలో పరిష్కారం లభించలేదని ఉద్యోగ సంఘాల జేఏసీ చైర్మన్, టీఎన్జీవోల కరీంనగర్ జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఇక వినతులు, చర్చలు చాలన్నారు. ఉద్యోగుల హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 1న నిర్వహించే పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భద్రత--భరోసా లేని సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానం (ఓపీఎస్) పునరుద్ధరించే వరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. "పెన్షన్ భిక్ష కాదు.. ఉద్యోగి హక్కు" అని అన్నారు.

### మూడు సంవత్సరాలుగా పీఆర్సీ కోసం ఎదురుచూపులు

2018 పీఆర్సీ కాలపరిమితి 2023లో ముగిసినప్పటికీ కొత్త పీఆర్సీ కోసం ఉద్యోగులు ఎదురుచూస్తున్నారని తెలిపారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వెంటనే పీఆర్సీ అమలు చేయాలని, పెండింగ్లో ఉన్న డీఏలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల ఆరోగ్య భద్రత కోసం హెల్త్ కార్డు వ్యవస్థను మెరుగుపరచడంతో పాటు, పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు రావాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు.

### మా సహనాన్ని చేతగానితనంగా చూడొద్దు

ప్రభుత్వంతో పలుమార్లు చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించేందుకు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోవడంతో ఉద్యోగుల్లో అసహనం పెరుగుతోందన్నారు. "సహనానికి కూడా ఒక హద్దు ఉంటుంది. మా సహనాన్ని పరీక్షించవద్దు.. చేతగానితనంగా చూడొద్దు" అని దారం శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఉద్యోగులు కీలక పాత్ర పోషించారని, సకల జనుల సమ్మె, సహాయ నిరాకరణ, వర్క్ టు రూల్, పెన్‌డౌన్, చాక్‌డౌన్ వంటి ఉద్యమాలు నిర్వహించిన చరిత్ర ఉద్యోగ సంఘాలకు ఉందని గుర్తుచేశారు. అవసరమైతే మరోసారి సమ్మె సైరన్ మోగించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

### సెప్టెంబర్ 8న ఉమ్మడి జిల్లా సన్నాహక సమావేశం

సెప్టెంబర్ 10న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సెప్టెంబర్ 8 సాయంత్రం 5 గంటలకు కరీంనగర్ టీఎన్జీవో కమ్యూనిటీ హాల్‌లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా సన్నాహక సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి ఎంప్లాయీస్ జేఏసీ చైర్మన్, టీఎన్జీవోల రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్, సెక్రటరీ జనరల్ ఏలూరు శ్రీనివాసరావు, టీఎన్జీవోల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ముజీబ్ హుస్సేన్ శ్యామ్, ఉమ్మడి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు, ఉద్యోగులు హాజరుకానున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 1న ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరై, భోజన విరామ సమయంలో నిరసన కార్యక్రమాల్లో పాల్గొని ఉద్యోగుల ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు.

"పెన్షన్ భిక్ష కాదు.. ఉద్యోగి హక్కు!"

"సీపీఎస్ రద్దు చేయాలి.. ఓపీఎస్ పునరుద్ధరించాలి!"

"ఐక్య పోరాటమే మన బలం.. హక్కుల సాధనే మన లక్ష్యం!" పీఆర్సీ, ఓపీఎస్ అమలు అయ్యే వరకు ఉద్యోగుల పోరాటం ఆగదని దారం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.

ఈ మేరకు జేఏసీ కన్వీనర్, టీజీవో జిల్లా అధ్యక్షులు మడిపల్లి కాళీచరణ్ గౌడ్, జిల్లా టీఎన్జీవోస్ కార్యదర్శి సంఘ్యం లక్ష్మణరావు, అద్ల అరవింద్ రెడ్డి, ముప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి, సర్దార్ హరేమేందర్ సింగ్, రాగి శ్రీనివాస్, గూడ ప్రభాకర్ రెడ్డి, మహిళా ఉద్యోగుల జిల్లా చైర్మన్ శారద సునీత, నాలుగో తరగతి ఉద్యోగుల ఉమ్మడి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కోట రామస్వామి, శంకర్, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు రాజేష్ భరద్వాజ్, సుమంత్రావు, రూరల్ అధ్యక్ష, కార్యదర్శులు వాస్తవిక గౌడ్, శ్రీమాన్ రెడ్డి, పోలు కిషన్, సత్యనారాయణ, నరేష్ తదితరులు సంయుక్తంగా పత్రికా ప్రకటన విడుదల చేశారు.



## మల్కాజిగిరిలో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలకు భారీ ఏర్పాట్లు

- మల్కాజిగిరిలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అభిమానులు సిద్ధమయ్యారు.

**(వినోద్, ?మల్కాజిగిరి ప్రజా తీర్పు) ఆగష్టు 30**

జనసేన పార్టీ అధినేత, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సెప్టెంబర్ 2న జరుపుకోనున్న జన్మదినాన్ని పురస్కరించుకుని మల్కాజిగిరిలో వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ?స్థానిక గాంధీ పార్క్ వద్ద పవన్ కళ్యాణ్ అభిమానులు, జనసేన నాయకులు భారీ కటౌట్లు, స్వాగత తోరణాలు, అకర్షణీయమైన బ్యానర్లతో పరిసర ప్రాంతాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. వేడుకల వివరాలు: ?రక్తదాన శిబిరం: ఉదయం పవన్ కళ్యాణ్ అభిమానుల ఆధ్వర్యంలో భారీ రక్తదాన కార్యక్రమం జరగనుంది. ?జన్మదిన వేడుకలు: మధ్యాహ్నం 12 గంటల నుంచి వేడుకలను అధికారికంగా, ఘనంగా నిర్వహించనున్నారు. ముఖ్య అతిథి: హైదరాబాద్ పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమానికి చేవెళ్ల ఇన్‌చార్జ్, తెలంగాణ జనసేన కీలక నాయకులు ప్రజిత్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఈ కార్యక్రమంలో నాచారం డివిజన్ జనసేన పార్టీ ఇన్‌చార్జ్ సన్నీతో పాటు జనసేన మహిళా విభాగం నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొననున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు.



## ఆటోను ఢీకొన్న కోళ్ల వ్యాన్.. ఒకరు మృతి

- క్షతగాత్రులను పరామర్శించిన ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం

**ఇమ్రాన్‌జోఫ్రా, కరీంనగర్, ఆగస్టు 30 (ప్రజాతీర్పు)**

కరీంనగర్ జిల్లా గంగాధర మండలం మంగంపేట గ్రామం బీసీ కాలనీకి చెందిన రైతు కూలీలు పత్తి చేనులో పనులకు ఆటోలో వెళ్తుండగా ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. మంగంపేట నుంచి మల్యాపూర్‌లో వ్యవసాయ కూలీ పనులకు వెళు ుండగా గంగాధర--కరీంనగర్ ప్రధాన రహదారిపై ర్యాకం లక్ష్మయ్య ఫంక్షన్ హాల్ వద్ద వెనుక నుంచి వచ్చిన కోళ్ల వ్యాన్ ఆటోను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో లింగాల దేవమ్మ (55) తీవ్రంగా గాయపడి ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందారు. మరో వ్యక్తి పరిస్థితి విషమంగా ఉండటంతో కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రమాద విషయం తెలుసుకున్న చొప్పదండి ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డా. మేడిపల్లి సత్యం వెంటనే సివిల్ ఆసుపత్రికి వెళ్లి క్షతగాత్రులను పరామర్శించారు. జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. అనంతరం మృతురాలు లింగాల దేవమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే, ప్రభుత్వం తరపున పరిహారం అందించాలని సీఎంఓ కార్యాలయానికి ఫోన్ చేసి కోరారు. ఎమ్మెల్యే వెంట మంగంపేట సర్పంచ్ లింగాల లింగయ్య, ఉప సర్పంచ్ నల్ల హనుమంతు, కాంగ్రెస్ నాయకులు బైరిశెట్టి సంపత్ తదితరులు ఉన్నారు. చొప్పదండి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, కరీంనగర్

# భద్రాచలంలో సెప్టెంబర్ 8, 9, 10 తేదీల్లో పారంపర్య వైద్యుల రాష్ట్ర మహాసభలు

- దేశీయ సాంప్రదాయ వైద్య విజ్ఞానాన్ని భావితరాలకు అందించడమే లక్ష్యం
- రాష్ట్రం నలుమూలల నుంచి 400 మంది వైద్యులు హాజరు

**భద్రాచలం, ఆగస్టు 30 (ప్రజా తీర్పు)**



పారంపర్య వైద్య మహా సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర మహాసభలను సెప్టెంబర్ 8, 9, 10 తేదీల్లో భద్రాచలంలో ఘనంగా నిర్వహించనున్నట్లు సంఘం రాష్ట్ర సలహాదారు మొక్కల వెంకటయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు వైద్య రామంచి శ్రీనివాస్, జిల్లా కన్వీనర్ వైద్య సుగుణారావు తెలిపారు. ఆదివారం ఎస్సీబీ నగర్‌లోని మొక్కల వెంకటయ్య ప్లాంటేషన్‌లో నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశంలో వారు మాట్లాడారు. భారతీయ సనాతన సాంప్రదాయ వైద్య విధానంలోని మెలకువలు, మూలాలు, అనుభవజ్ఞులైన వైద్యుల విజ్ఞానాన్ని పరస్పరం పంచుకోవడంతో పాటు, దేశీయ వైద్య విజ్ఞానాన్ని భావితరాలకు అందించాలనే ఉద్దేశంతో రాష్ట్ర మహాసభలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మూడు రోజుల పాటు మహాసభలు సీతారాముల సన్నిధి భద్రాచలంలో సెప్టెంబర్ 8, 9, 10 తేదీల్లో మూడు రోజుల పాటు మహాసభలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. భక్త మార్కండేయ పద్మశాలి భవన్‌లో జరిగే ఈ మహాసభలకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి సుమారు 400 మంది పారంపర్య వైద్యులు హాజరుకానున్నట్లు తెలిపారు.

పారంపర్య వైద్య విధానంలో అనుభవజ్ఞులైన వైద్యులు సాధించిన జ్ఞానం, పూర్వీకుల నుంచి వస్తున్న వైద్య పద్ధతులు, ఔషధ మొక్కల వినియోగం, సంప్రదాయ వైద్య విధానంలోని ప్రత్యేకతలపై మహాసభల్లో చర్చించనున్నట్లు తెలిపారు. సంప్రదాయ వైద్య విజ్ఞానాన్ని శాస్త్రీయ దృక్పథంతో భవిష్యత్ తరాలకు అందించేందుకు ఈ మహాసభలు వేదికగా నిలుస్తాయని పేర్కొన్నారు.

### ప్రముఖుల హాజరు

ఈ రాష్ట్ర మహాసభలకు శైవ క్షేత్ర పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ శివ స్వామీజీ, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, స్థానిక శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, వైద్య శ్రీ జమాల్ ఖాన్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సంఘం రాష్ట్ర అధ్యక్షులు వైద్య దొంత యాత్రి మహా ఋషి, ప్రధాన కార్యదర్శి బండి వెంకటేశ్వర్లు, కోశాధికారులు టి. దుర్గారాణి, వి. అరుణతో పాటు రాష్ట్ర నాయకులు, వివిధ జిల్లాల ప్రతినిధులు మహాసభల్లో పాల్గొననున్నట్లు తెలిపారు.

### మహాసభలను విజయవంతం చేయాలి

పారంపర్య వైద్య విధానాన్ని పరిరక్షించడంతో పాటు అనుభవజ్ఞులైన వైద్యుల విజ్ఞానాన్ని పరస్పరం పంచుకునేందుకు ఈ మహాసభలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని నిర్వాహకులు పేర్కొన్నారు. రాష్ట్రంలోని పారంపర్య వైద్యులు, వైద్య రంగంపై ఆసక్తి ఉన్నవారు పెద్ద సంఖ్యలో పాల్గొని మహాసభలను విజయవంతం చేయాలని మొక్కల వెంకటయ్య, వైద్య రామంచి శ్రీనివాస్, వైద్య సుగుణారావు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ప్రధానమంత్రి మన్ కీ బాత్ మొక్కల రాజశేఖర్, హరిత దీక్షకురాలు చిన్నారి నైనిక రజువ, సభ్యులు వైద్య వి. నరసింహారావు, ఎండి ముస్తఫా, శంకర్ బంగారి, రాయి లక్ష్మి, దశరథ్ రజువ, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.కావాలంటే ఇదే వార్తను ఇంకా ఘాటైన పత్రికా శైలిలో, చిన్నగా ఒక కాలమ్ వార్తగా కూడా మార్చగలను.

# వస్త్ర వ్యాపార సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) ఆగస్టు 30.**



జగిత్యాల పట్టణ వర్తక సంఘం ఆధ్వర్యంలో జగిత్యాల పట్టణ వస్త్ర వ్యాపార సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, డీసీసీ అధ్యక్షులు గాజంగి నందయ్య, మున్సిపల్ చైర్పర్సన్ సమిండ్ల వాణి, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కమతాల శ్రీనివాస్, తాజా మాజీ జడ్పీ చైర్పర్సన్ దావా వసంత సురేష్, జగిత్యాల బీజేపీ నియోజకవర్గ భోగ శ్రావణి తదితరులు హాజరై నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు ఆకుబత్తిని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సామల నటశేఖర్ పాటు నూతన కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. నూతన కార్యవర్గ సభ్యులకు అతిథులు హృదయపూర్వక శు భాకాంక్షలు తెలిపారు. అధ్యక్షులు ఆకుబత్తిని శ్రీనివాస్ మాట్లాడుతూ, వస్త్ర వ్యాపారుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. సంఘ సభ్యులందరినీ కలుపుకొని వస్త్ర వ్యాపార సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ మాట్లాడుతూ, వస్త్ర వ్యాపారుల సమస్యలను పరిష్కరించేందుకు సంఘం ఐక్యంగా ముందుకు సాగాలని అన్నారు. నూతన కార్యవర్గం వ్యాపారుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ సంఘానికి మరింత మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. నూతన కార్యవర్గంలో గౌరవ అధ్యక్షులు కస్తూరి శశిధర్, అధ్యక్షులు ఆకుబత్తిని శ్రీనివాస్, ఉపాధ్యక్షులు మానుపల్లి శ్రీనివాస్, గుండేటి వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి సాముల నరేష్, సహాయ కార్యదర్శులు అనుమల్ల శ్రీనివాస్, శిరిపురం నాగభూషణం, కోశాధికారి గుండేటి ప్రసాద్ పాటు కార్యవర్గ సభ్యులు చౌటపల్లి నరేష్, అలుసు రాంప్రకాశ్, ఎద్దెపల్లి రాజేంద్రప్రసాద్, గట్టు జలేందర్, ఆడెపు శ్రీనివాస్, పీరాల రాంప్రసాద్ మరియు గౌరవ సలహాదారులు మంచాల రంగోపాల్, బట్టి శంకర్‌రావు, భోనగిరి రమేష్, అల్లే చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో వస్త్ర వ్యాపార సంఘం సభ్యులు, పట్టణ వర్తక సంఘం ప్రతినిధులు, వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.



## విజ్ఞాన యాత్రలో జగిత్యాల పద్మశాలి సంఘ మహిళలు

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) ఆగస్టు 30.**

జగిత్యాల పట్టణ పద్మశాలి సంఘ మహిళా మండలి సభ్యులు దాదాపు 50 మంది ఆదివారం జగిత్యాల నుండి విజ్ఞాన యాత్ర కు వెళ్లారు. ఈ ఆధ్యాత్మిక, విజ్ఞాన యాత్ర మాకు ఎంతో ఆనందానికి దోహదపడుతుందని మహిళా మండలి సభ్యులు అన్నారు. ఈ యాత్రలో కాల భైరవ ఆలయం, చాముండేశ్వరి ఆలయం, ఏడు పాయల దుర్గమ్మను దర్శించినట్లు తెలిపారు. ఈ యాత్రలో సింగం పద్మ: భీమనాతి ఉమారాణి , అనుమండ్ల పద్మావతి, బాలె శోభారాణి వడ్డ పెడ్లి మనోహర, సింగం లతా కస్తూరి శైలజ గుండేటి పద్మ తదితరులు ఉన్నారు.

## శిశుమందిర్‌లో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు

**ఇమ్రాన్‌జోహ్రీ, కరీంనగర్, ఆగస్టు 30 (ప్రజాతీర్పు)**




శ్రీ సరస్వతి శిశుమందిర్ హైస్కూల్ (జు/వీ), కరీంనగర్‌లో జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు వివిధ క్రీడా పోటీలను ఉత్సాహభరితంగా నిర్వహించారు. విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి, క్రమశిక్షణ, జట్టుగా పనిచేసే తత్వం, ఆరోగ్యకరమైన పోటీ మనస్తత్వాన్ని పెంపొందించే ఉద్దేశంతో పలు క్రీడా పోటీలను నిర్వహించారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. పోటీల అనంతరం వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచి విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానాచార్యులు మోర రణధీర్ మాట్లాడుతూ, విద్యార్థుల సమగ్ర వికాసంలో విద్యతో పాటు క్రీడలు కూడా కీలక పాత్ర పోషిస్తాయని, ప్రతి విద్యార్థి క్రీడల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు. పాఠశాల కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నారెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు క్రీడలను కేవలం పోటీగా కాకుండా ఆరోగ్యం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందించే సాధనంగా భావించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సమితి కార్యదర్శి ఎలగందుల సత్యనారాయణ, గట్టు శ్రీనివాస్, బొడ్ల శ్రీనివాస్, కోట లక్ష్మారెడ్డి, కొత్తూరి ముకుందం, అప్పిడి వకుళాదేవి, డా. ఎలగందుల శ్రీనివాస్, పులాల శ్యామ్, రాపర్తి శ్రీనివాస్, తాటి రాజేశ్వర్ రావు, మేచినేని దేవేందర్ రావు, ఆచార్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ పాఠశాల యాజమాన్యం అభినందనలు తెలిపింది.




## అన్నదానం...మహా దానం...

● ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్...

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) ఆగస్టు 30.**

జగిత్యాల సత్యసాయి సేవా సమితి సత్యసాయి నిత్య అన్నదాన సేవా ట్రస్ట్ జగిత్యాల ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో నిర్వహిస్తున్న శ్రీ సత్య సాయి నిత్యాన్న ప్రసాద సేవా పథకం (రోగుల సహాయకులకు ఉచిత అన్న ప్రసాదం) పదవ వార్షికోత్సవం సందర్భంగా హాజరైన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొని వార్షికోత్సవం కేక్ కట్ చేసి,సహాయకులకు అన్న ప్రసాదం స్వయంగా వడ్డించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్న దానం మహా దానం గా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి శ్రీనివాస్, డి సి సి అధ్యక్షులు గాజంగి నందయ్య,పట్టణ అధ్యక్షులు కొత్త మోహన్,కౌన్సిలర్ పిట్ట ధర్మరాజు ,ఆర్ ఎం ఓ డా. విజయ్ రెడ్డి,రాజు,సత్య సాయి ట్రస్ట్ సభ్యులు,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి పరిరక్షణకు బి ఎం ఎస్ ఆధ్వర్యంలో కార్మికుల ఐక్య పోరాటం :

**(అరికిల్ల జయకుమార్, ప్రజా తీర్పు, మంచి ర్యాల)ఆగస్టు 30**

సింగరేణి కార్మికుల12వ, వేతన కమిటీ ఏర్పాటుకు వెంటనే నోటిఫికేషన్ ఇవ్వాలని మరియు సింగరేణి సంస్థను పరిరక్షించడంతో పాటు కార్మికుల హక్కులు, ప్రయోజనాలను కాపాడేందుకు కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బిఎంఎస్) నాయకులు పిలుపునిచ్చారు. విద్యుత్ సంస్థల నుంచి సింగరేణికి రావాల్సిన రూ.50 వేల కోట్లకు పైగా బకాయిల నేపథ్యంలో సంస్థ ఆర్థిక పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేశారు. సింగరేణిని రాజకీయ జోక్యాల నుంచి కాపాడాలని, సంస్థకు రావాల్సిన విద్యుత్ బొగ్గు బకాయిలను సకాలంలో చెల్లించేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. సంస్థ ఆర్థిక పరిరక్షణకు సమగ్ర చర్యలు చేపట్టాలని కోరారు. అదేవిధంగా 12వ జాయింట్ బైపార్టైట్ కమిటీ ఫర్ ది కోల్ ఇండస్ట్రీ (జేబీసీసీఐ) వేతన సవరణ కమిటీ ఏర్పాటుకు వెంటనే నోటిఫికేషన్ జారీ చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణి పరిరక్షణ, సంస్థ ఆర్థిక బలోపేతం, కార్మికుల హక్కుల సంరక్షణ, 12వ, వేతన కమిటీ సాధన అనే నాలుగు ప్రధాన అంశాలపై కార్మికులు ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ డిమాండ్ లపై ఆగస్టు 31న సాయంత్రం 5 గంటలకు నస్పూర్ కాలనీ ప్రెస్ క్లబ్‌లో ప్రత్యేక సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సదస్సుకు బిఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కలాల్, శ్రీనివాస్, ప్రత్యేక అతిథిగా హాజరై సింగరేణి పరిరక్షణ, సంస్థ ఆర్థిక పరిస్థితి, కార్మికుల హక్కులు, 12వ, వేతన సవరణ కమిటీ ఏర్పాటుపై సూచనలు, సలహాలు అందించనున్నారని పేర్కొన్నారు.సింగరేణికి చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓబీసీ, సీఎంఓఐఏ సంఘాల నాయకులు కూడా ముఖ్య అతిథులుగా పాల్గొని కార్మిక సంక్షేమం, సామాజిక న్యాయం, 12వ, వేతన కమిటీ సాధనపై తమ అభిప్రాయాలు, మద్దతు తెలియజేయనున్నట్లు పేర్కొన్నారు. సింగరేణి కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని సదస్సును విజయవంతం చేయాలని బిఎంఎస్ శ్రీరాంపూర్ ఏరియా నాయకులు ఏరియా ఉపాధ్యక్షుడు నాతాడి శ్రీధర్ రెడ్డి, కార్యదర్శి రాజారాం, కిరణ్‌కుమార్ విజ్ఞప్తి చేశారు. 12వ, వేతన కమిటీ ఏర్పాటుతో పాటు సింగరేణి పరిరక్షణ, కార్మికుల హక్కుల సాధన కోసం ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు.



## డబ్ల్యూపీఎస్ అండ్ జీఏ కోఆర్డినేటర్ గా అజ్మీరా కిషోర్, జనరల్ కెప్టెన్ గా రాపూరి బాబురావు నియామకం

**(పొనకంటి ఉపేందర్ రావు, ఇల్లందు ప్రజాతీర్పు) ఆగస్టు 30**

ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్పోర్ట్స్ అండ్ గేమ్స్ కు సంబంధించి కోఆర్డినేటర్ మరియు జనరల్ కెప్టెన్ నియామక కార్యక్రమం జనరల్ మేనేజర్ వి కృష్ణయ్య ఆదేశాల మేరకు శనివారం నిర్వహించారు. ఇంచార్జ్ ఎస్వో టు జీఎం మరియు ఏరియా క్వాలిటీ మేనేజర్ కె రామదాసు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ నజీర్ అహ్మద్, ప్రాతినిధ్య సంఘం ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ జె వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కె రామదాసు మాట్లాడుతూ డబ్ల్యూపీఎస్ అండ్ జీఏ కోఆర్డినేటర్ గా అజ్మీరా కిషోర్ ను, జనరల్ కెప్టెన్గా రాపూరి బాబురావును నియమించినట్లు తెలిపారు. సింగరేణి సంస్థ బొగ్గు ఉత్పత్తితో పాటు ఉద్యోగుల మానసిక ఉల్లాసం, ఆరోగ్యం మరియు ఒత్తిడి తగ్గించేందుకు క్రీడలను ప్రత్యేకంగా ప్రోత్సహిస్తోందని అన్నారు. ఇతర సంస్థల్లో లేని విధంగా సింగరేణి ఉద్యోగులకు క్రీడల్లో ప్రతిభను వెలికితీసేందుకు అనేక అవకాశాలను కల్పిస్తోందని పేర్కొన్నారు. సంస్థ కల్పిస్తున్న ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఇల్లందు ఏరియా క్రీడాకారులు తమ తమ క్రీడల్లో ప్రతిభను చాటాలని, కంపెనీ స్థాయి మరియు కోల్ ఇండియా స్థాయిలో రాణించి ఇల్లందు ఏరియాతో పాటు సింగరేణి సంస్థకు మంచి పేరు, ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏరియా డిప్యూటీ జనరల్ మేనేజర్ పర్సనల్ అజ్మీరా తుకారాం, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ జి సుధాకర్, డబ్ల్యూపీఎస్ అండ్ జీఏ హానరరీ సెక్రటరీ అశోక్, క్లర్క్ వీరన్న పాల్గొన్నారు.

## 40 క్వింటాళ్ల అక్రమ బియ్యం వాహనం సీజ్ -- ఐదుగురిపై కేసు నమోదు

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు) ఆగస్టు 30**



ప్రజా పంపిణీ వ్యవస్థ బియ్యం అక్రమ రవాణాపై టేకులపల్లి పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ రోహిత్ రాజు ఉత్తర్వుల మేరకు,ఇల్లందు డి.ఎస్.పి వెంకన్న బాబు ఆదేశాల ప్రకారం సీఐ బి . స త్య నా రా య ణ పర్యవేక్షణలో ఆదివారం ఉదయం టేకులపల్లి ఎస్ఐ తిరుపతి తమ సిబ్బందితో కలిసి నిర్వహించిన తనిఖీల్లో భారీగా అక్రమ రేషన్ బియ్యం పట్టుబడింది. ఆదివారం ఉదయం 10:00 గంటల సమయంలో టేకులపల్లిలోని భారత్ పెట్రోల్ బంక్ సమీపంలో పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో అనుమానాస్పదంగా వస్తున్న అశోక్ లేల్యాండ్'బడా దోస్త్'వాహనాన్ని తనిఖీ చేయగా,అందులో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం లభ్యమైంది. వాహన యజమాని అయిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం,కాకినాడ జిల్లా గొల్లప్రోలు గ్రామానికి చెందిన మోగిల్ల శివ ప్రసాద్ ను అదుపులోకి తీసుకుని విచారించగా కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. కాకినాడ జిల్లాకు చెందిన అనిశెట్టిశ్రీనివా(స్పోద్భ)లంతో, పాల్వంచకు చెందిన పిట్టల సంపత్ కుమార్,బోయిన నాగేంద్ర బాబు, కొప్పురాయి గ్రామానికి చెందిన గొగ్గల కల్యాణ్ కుమార్ లు గత కొన్ని రోజులుగా టేకులపల్లి మండల పరిసర గ్రామాల నుండి తక్కువ ధరకు బియ్యాన్ని సేకరించి అక్రమంగా నిల్వ చేశారు. ఈ బియ్యాన్ని కాకినాడ తరలిస్తే ఎక్కువ కిరాయి ఇస్తామనిచెప్పడంతో,మోగిల్ల శివ ప్రసాద్ తన వాహనంలో సుమారు 40 క్వింటాళ్ల బియ్యాన్ని లోడ్.చేసుకునిబయలుదేరాడు. మార్గమధ్యలో టేకులపల్లి పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి ఈ వాహనాన్ని పట్టుకున్నారు. స్వాధీనం చేసుకున్న 40 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం విలువ మార్కెట్లో సుమారు ?1,01,250/- ఉంటుందని అధికారులు అంచనా వేశారు. రవాణాకు ఉపయోగిస్తున్న అశోక్ లేల్యాండ్ వాహనంతో పాటు బియ్యాన్ని సీజ్ చేసి, నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ అక్రమ దందాలో భాగస్వాములైన ఐదుగురు నేరస్థులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఎస్ఐ తిరుపతి హెచ్చరిక: ప్రభుత్వం పేదల కోసం అందిస్తున్న పిడిఎస్ రేషన్ బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేసినా,నిల్వ చేసినా లేదా సరిహద్దులు దాటించి రవాణా చేసినా చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని,అలాంటి వారిపై పిడి యాక్ట్ నమోదు చేయడానికి కూడా వెనుకాడబోమని ఎస్ఐ తిరుపతి ఈ సందర్భంగా హెచ్చరించారు.



## ఘనంగా ఆలయ మాజీ కమిటీ చైర్మన్ రామ్ పటేల్ జన్మదిన వేడుకలు

**మద్నూర్, ఆగస్టు 30 (ప్రజా తీర్పు )**

కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలం సలాబత్పూర్ ఆలయ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రామ్ పటేల్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయన నివాసంలో ఆదివారం పెద్ద ఎక్లరా గ్రామ సర్పంచ్ సోమవార్ మహేష్ వారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ చైర్మన్ తో బర్త్ డే కేక్ కట్ చేయించి, ఘనంగా శాలువాతో సన్మానించారు. సర్పంచ్ మహేష్ మాట్లాడుతూ...ఆయురారోగ్యాలు, అష్ట ఐశ్వర్యాలు మరియు ఆ భగవంతుని పూర్ణ అనుగ్రహం మీకు ఎల్లప్పుడూ ఉండాలని,మరెన్నో పుట్టినరోజులు ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మహేష్ నాయకులు సంతోష్ మేస్త్రి అభిషేక్ పటేల్, ఉప సర్పంచ్ వట్నాల్ వార్ రమేష్, హన్మంత్ రావు వున్నారు.

## ఖైదీలు బయట పనికెళ్లి రావచ్చు

### జార్ఖండ్ జైళ్లలో సంస్కరణలు

రాంచీ: ఎంపిక చేసిన ఖైదీలు పగటిపూట జైలు వెలుపల పనిచేసి, సాయంత్రం తిరిగివచ్చేలా జైలు సంస్కరణల విధానాన్ని జార్ఖండ్ ప్రభుత్వం సిద్ధం చేస్తున్నది. పునరావాసంతో పాటు ఆదా య మద్దతును అందించడం, ఖైదీలు తిరిగి సమాజంలో సులభంగా కలిసిపోయేలా చేయడమే ఈ చర్య ముఖ్య ఉద్దేశం. ఖైదీలు స్వయం సమృద్ధిని సాధించడానికి, వారి కుటుంబాలకు ఆర్థికంగా సహాయపడటానికి, విడుదలైన తర్వాత కొత్త జీవితానికి వారిని సిద్ధం చేసేందుకు ఈ చొరవ ఉపయోగపడుతుందని ప్రభుత్వం భావిస్తున్నది.

# గర్భిణీ స్త్రీలకు ఘనంగా సీమంతం కార్యక్రమం

కౌన్సిలర్ ఉల్లింగ విజయలక్ష్మి

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు) ఆగస్టు 30**



మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డులో గల మొహల్లా నెంబర్ 16 పాఠశాలలో 16వ వార్డు అంగన్వాడీ సెంటర్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు సీమంతం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక కౌన్సిలర్ ఉల్లింగ విజయలక్ష్మి సతీష్ మరియు 14వ వార్డు కౌన్సిలర్ నిరుడు ఉపేంద్ర హాజరై గర్భిణీ స్త్రీలకు సీమంతం నిర్వహించి, పండ్లు, పౌష్టికాహారం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక కౌన్సిలర్ మాట్లాడుతూ గర్భధారణ సమయంలో తల్లి ఆరోగ్యమే కాకుండా కడుపులోని శిశువు ఆరోగ్యం కూడా ఎంతో ముఖ్యమని అన్నారు. గర్భిణీలు వైద్యుల సూచనల మేరకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, అవసరమైన టీకాలు వేయించుకోవాలని సూచించారు. గర్భిణీలు ప్రతిరోజూ పోషక విలువలు కలిగిన సమతుల్య ఆహారం తీసుకోవాలని తెలిపారు. ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, పప్పులు, శనగలు, గుడ్లు, పాలు, పెరుగు, చిరుధాన్యాలు వంటి ఆహార పదార్థాలను తీసుకోవడం ద్వారా తల్లికి, బిడ్డకు అవసరమైన పోషకాలు అందుతాయని చెప్పారు. వైద్యుల సూచన మేరకు ఐరన్, ఫోలిక్ యాసిడ్, కాల్షియం వంటి మందులను క్రమం తప్పకుండా తీసుకోవాలని సూచించారు. అలాగే గర్భిణీలు అధిక శ్రమకు దూరంగా ఉండి తగినంత విశ్రాంతి తీసుకోవాలని, పరిశుభ్రత పాటించాలని, కలుషితమైన మరియు బయట ఆహారాన్ని తీసుకోకుండా ఇంట్లో తయారు చేసిన తాజా ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. గర్భధారణ సమయంలో తీవ్రమైన కడుపునొప్పి, అధిక రక్తస్రావం, తీవ్రమైన తలనొప్పి, చూపు మసకబారడం, చేతులు కాళ్ల వాపు, జ్వరం లేదా బిడ్డ కదలికలు తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తే ఆలస్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని కౌన్సిలర్ విజయలక్ష్మి సూచించారు. తల్లి ఆరోగ్యంగా ఉంటేనే బిడ్డ ఆరోగ్యంగా జన్మిస్తుందని, ప్రతి గర్భిణీకి ప్రభుత్వం అందిస్తున్న ఆరోగ్య సేవలు, అంగన్వాడీ ద్వారా అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో టీచర్లు మాధవి, ధనలక్ష్మి, శారద, తారాబాయి, లావణ్య, గర్భిణీ స్త్రీలు, అంగన్వాడీ సిబ్బంది, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




## శిశుమందిర్ లో జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు

**(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) ఆగస్టు 30**

స్థానిక శ్రీసరస్వతి శిశుమందిర్ ఉన్నత పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు వివిధ క్రీడా పోటీలను ఉత్సాహభరితంగా నిర్వహించారు. విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి, క్రమశిక్షణ, జట్టుగా పనిచేసే తత్వం మరియు ఆరోగ్యకరమైన పోటీ మనస్తత్వాన్ని పెంపొందించే ఉద్దేశంతో వివిధ క్రీడా పోటీలను నిర్వహించడం జరిగింది. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. పోటీల అనంతరం వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచి విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానాచార్యులు మోర రణధీర్ మాట్లాడుతూ, విద్యార్థుల సమగ్ర వికాసంలో విద్యతో పాటు క్రీడలు కూడా కీలక పాత్ర పోషిస్తాయని, ప్రతి విద్యార్థి క్రీడల్లో పాల్గొనాలని సూచించారు.విద్యార్థులు క్రీడలను కేవలం పోటీగా కాకుండా ఆరోగ్యం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం మరియు నాయకత్వ లక్షణాలను పెంపొందించే సాధనంగా భావించాలని పాఠశాల కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నారెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో సమితి కార్యదర్శి ఎలగందుల సత్యనారాయణ, గట్టు శ్రీనివాస్, బొడ్ల శ్రీనివాస్, కోట లక్ష్మారెడ్డి, కొత్తూరి ముకుందం, అప్పిడి వకుళా దేవి, డా ఎలగందుల శ్రీనివాస్, పులాల శ్యామ్, రాపర్తి శ్రీనివాస్, తాటి రాజేశ్వర్ రావు, మేచినేని దేవేందర్ రావు, ఆచార్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ పాఠశాల యాజమాన్యం అభినందనలు తెలిపింది.



## ఆటోను ఢీకొన్న కోళ్ల వ్యాన్ ఒకరు మృతి

### క్షతగాత్రులను పరామర్శించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) ఆగస్టు 30**

కరీంనగర్ జిల్లా గంగాధర మండలం మంగంపేట గ్రామం బీసీ కాలనీకి చెందిన రైతు కూలీలు నేడు పత్తి చేనులో పనులకు ఆటోలో వెళ్తుండగా ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మంగంపేట నుండి మల్యాపూర్ లో వ్యవసాయ కూలీ పనులకు వెళ్తుండగా, గంగాధర - కరీంనగర్ రోడ్డులో ర్యాకం లక్ష్మయ్య ఫంక్షన్ హాల్ వద్ద వెనుక నుండి వస్తున్న కోళ్ల వ్యాన్ ఆటోను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో లింగాల దేవమ్మ (55) అనే వృద్ధురాలు తీవ్రంగా గాయపడి ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందారు. మరొకరి పరిస్థితి విషమంగా ఉండి కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

విషయం తెలుసుకున్న చొప్పదండి ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ మేడిపల్లి సత్యం వెంటనే సివిల్ ఆసుపత్రికి వెళ్లి క్షతగాత్రులను పరామర్శించారు. జిల్లా కలెక్టర్ తో ఫోన్లో మాట్లాడి క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. అలాగే మృతురాలు లింగాల దేవమ్మ కుటుంబాన్ని పరామర్శించి, ప్రభుత్వం తరఫున పరిహారం అందించాలని సీఎంఓ కార్యాలయానికి ఫోన్ చేసి కోరారు. ఆయన వెంట మంగంపేట సర్పంచ్ లింగాల లింగయ్య, ఉప సర్పంచ్ నల్ల హనుమంతు, కాంగ్రెస్ నాయకులు బైరిశెట్టి సంపత్ తదితరులు ఉన్నారు



## ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గారికీ కలిసిన నూతన పట్టణ పద్మశాలి సంఘ బాధ్యులు

**నర్సంపేట టౌన్ ఆగస్టు 30 ప్రజా తీర్పు ప్రతినిధి**

ఇటీవల నర్సంపేట పట్టణ పద్మశాలి సంఘ ఎన్నికల్లో ఏకగ్రీవంగా అధ్యక్షులుగా ఎన్నికైన కుచన రవీందర్, ప్రధాన కార్యదర్శి పెండెం భాస్కర్, కోశాధికారి గాజుల రాము తో పాటు నర్సంపేట పట్టణ పద్మశాలి సంఘం బాధ్యులు నేడు స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు పెద్దలు దొంతి మాధవరెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి త్వరలో జరగబోయే ప్రమాణ స్వీకారానికి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ని ఆహ్వానించడం జరిగింది అనంతరం నూతనంగా ఎన్నికైన పట్టణ పద్మశాలి సంఘ బాధ్యులను శాలువాలతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన పద్మశాలి సంఘ బాధ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని, అదే విధంగా పద్మశాలి సంఘాన్ని కుల బాంధవుల సహాయ సహకారాలతో అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టి పి సి సి సభ్యులు పెండెం రామానంద్ , కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు

## 15.6 కిలోల బంగారం పట్టివేత మహిళ నుంచి స్వాధీనం



భారత్-బంగ్లాదేశ్ సరిహద్దులో భారీగా బంగారం పట్టుబడింది. ఒక మహిళ అక్రమంగా రవాణా చేస్తున్న రూ.24.95 కోట్ల విలువైన 15.607 కిలోల బంగారాన్ని స్వాధీనం చేసుకొన్నట్టు బీఎస్ఎఫ్ తెలిపింది. పశ్చిమ బెంగాల్ నాదియా జిల్లాలో బన్పూర్ సరిహద్దు వద్ద ఈ బంగారాన్ని సీజ్ చేసినట్టు వెల్లడించింది. ఒక మహిళ అనుమానాస్పదంగా సంచరించడాన్ని గుర్తించిన జవాన్లు ఆమెను నిర్బంధించి సోదా చేయగా ఈ అక్రమ రవాణా విషయం వెలుగు చూసింది. తదుపరి విచారణ, చట్టపరమైన చర్యల నిమిత్తం ఆ మహిళను కృష్ణగంజ్ పోలీసులకు అప్పగించనున్నారు.

# తీగలగుట్టపల్లి రైల్వేగేట్ వద్ద తారు రోడ్డు పనులకు శంకుస్థాపన

- మున్సిపల్ సాధారణ నిధులు 33 లక్షలతో రోడ్డు నిర్మాణం

**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) ఆగస్టు 30**



కరీంనగర్ తీగలగుట్టపల్లి రైల్వే స్టేషన్ వద్ద సరైన రోడ్డు సౌకర్యం లేక స్థానిక ప్రజలు, ప్రయాణికులు, వాహనదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం చూపేందుకు నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఈ రైల్వే గేట్ నుండి ప్రతిరోజూ పెద్ద సంఖ్యలో ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారని, రోడ్డు సౌకర్యం సరిగా లేక ముఖ్యంగా వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు మేయర్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల సమస్యను వెంటనే పరిష్కరించాలనే ఉద్దేశంతో మేయర్ సంబంధిత ఆర్అండ్‌బీ అధికారులతో మాట్లాడి రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు. అయితే రోడ్డు నిర్మాణానికి అవసరమైన నిధుల కొరత ఉందని ఆర్అండ్‌బీ అధికారులు మేయర్‌కు తెలియజేయడంతో, ప్రజలు మరింత కాలం ఇబ్బందులు పడకుండా ప్రత్యామ్నాయ మార్గంలో సమస్యను పరిష్కరించాలని మేయర్ నిర్ణయించారు. ఇందులో భాగంగా మున్సిపల్ సాధారణ నిధులు నుంచి రూ.33 లక్షలు కేటాయించి తారు రోడ్డు నిర్మాణ పనులు చేపట్టేలా చర్యలు తీసుకున్నారు. అందులో భాగంగా తీగలగుట్టపల్లి రైల్వే గేట్ వద్ద రూ.33 లక్షల మున్సిపల్ సాధారణ నిధులతో నిర్మించనున్న తారు రోడ్డు పనులకు నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రత్యేక చొరవతో సేతుబంధన్ స్కీం కింద ఆర్ఓబీ నిర్మాణానికి దాదాపు రూ.150 కోట్ల నిధులు మంజూరు చేయించారని, ఆ నిధులతో చేపట్టిన ఆర్ఓబీ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. నగరానికి కేంద్ర ప్రభుత్వం నుంచి భారీగా నిధులు తీసుకువచ్చి ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కృషి చేస్తున్నారని మేయర్ పేర్కొన్నారు. నగర ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు, సౌకర్యవంతమైన రవాణా వ్యవస్థను అందించడమే నగర పాలక సంస్థ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజలు ప్రతిరోజూ ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటికి సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చూపేందుకు నగర పాలక సంస్థ నిరంతరం కృషి చేస్తోందన్నారు. తీగలగుట్టపల్లి రైల్వే గేట్ వద్ద తారు రోడ్డు నిర్మాణం పూర్తయితే రైల్వే స్టేషన్‌కు వచ్చే ప్రయాణికులతో పాటు స్థానిక ప్రజలు, ద్విచక్ర వాహనదారులు, ఆటోలు, ఇతర వాహనదారులకు రాకపోకలు మరింత సులభతరం అవుతాయని తెలిపారు. రోడ్డు నిర్మాణంతో ఈ ప్రాంతంలో రవాణా సౌకర్యం మెరుగుపడి ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని మేయర్ అన్నారు. నగరంలోని ప్రతి డివిజన్‌లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను గుర్తించి ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు, వీధి దీపాలు తదితర మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ఎక్కడా రాజీ పడకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. నిర్ణయించిన గడువులోగా పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా నగర పాలక సంస్థ వద్ద అందుబాటులో ఉన్న నిధులను సమర్థవంతంగా వినియోగిస్తూ అభివృద్ధి పనులు చేపడుతున్నామని మేయర్ తెలిపారు. ప్రజల నుంచి వచ్చే సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు, కార్పొరేటర్లు సాదినేని లావణ్య మునిందర్, భారీ అపర్ణ జితేందర్, మున్సిపల్ అధికారులు, రైల్వే అధికారులు, స్థానిక ప్రజలు, నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పీర్జాదిగూడ పి అండ్ టి కాలనీ హౌస్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికల్లో విజయదుందుభి

### 177 ఓట్ల భారీ మెజారిటీతో జే. తిరుపతి రెడ్డి ఘన విజయం.

**మేడిపల్లి, ఆగస్టు 30. ( ప్రజాతీర్పు )**



పీర్జాదిగూడ పి అండ్ టి కాలనీ హౌస్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికల్లో జే. తిరుపతి రెడ్డి ఘన విజయం సాధించారు. మొత్తం504 ఓట్లు పోలవగా,తిరుపతి రెడ్డికి 340 ఓట్లు లభించి,177 ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధించారు. ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ,తనపై నమ్మకం ఉంచి అమూల్యమైన ఓటుతో విజయాన్ని అందించిన కాలనీవాసులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ విజయం తన ఒక్కరిది కాదని,కాలనీవాసులందరి విజయమని పేర్కొన్నారు. కాలనీ అభివృద్ధి,సంక్షేమం,సమస్యల పరిష్కారం కోసం నిబద్ధతతో పనిచేస్తానని,ప్రతి ఒక్కరినీ కలుపుకుని ముందుకు సాగుతానని తిరుపతి రెడ్డి తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని హామీ ఇచ్చారు.

## తిలక్ గ్రౌండ్ వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నేత్రదానం

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) ఆగస్టు 30**



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణానికి చెందిన భూంపల్లి రాజేశ్వరరావుడ శ్రీ ధర్ గార్ల అమ్మ (83) నీల అనారోగ్యంతో, కన్నుమూశారు దుఃఖంలో ఉన్న వీరు తిలక్ వాకర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నేత్రదానం చేశారు నేత్రదానం ఎంత గొప్ప గొప్ప నిర్ణయం మనీ మరొకరికి చూపునిచ్చే మహాత్ర కార్యమని అన్నారు నేత్రం దానం ఇవ్వడం అనేది సమాజానికి మార్గదర్శనం మనిషి అన్నారు,ఎంతో బాధలో ఉన్నప్పటికీ నేత్రదానానికి అంగీకరించటం గొప్ప మనసుకు నిదర్శనం అన్నారు గోదావరిఖని నుంచి టెక్నిషన్ ప్రదీప్, వచ్చి నేత్రదానం కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వారికి అభినందలు తెలిపారు ఈ కార్యక్రమంలో తిలక్ గ్రౌండ్ వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు రంగ రామన్న, కజ్జం రమేష్, లింగాల రాజేశం, నాగుల లింగయ్య శ్రీనివాసరాజు, రాజేశ్వరరావు వారి కుటుంబ సభ్యులు మిత్రులు తదితరులు పాల్గొన్నారు

# గెజిట్ ఉన్నా.. గుండి పంచాయతీకి అందని హక్కులు

- గోపాల్‌రావుపేటలో గుండి శివారు భూములపై కొనసాగుతున్న నిర్మాణ అనుమతులు
- గుండి పంచాయతీ ఆదాయానికి భారీ గండి... ?
- ఏళ్లుగా పరిష్కారం కాని సరిహద్దు వివాదం
- తక్షణమే హద్దులు నిర్ణయించాలని గుండి గ్రామస్తుల డిమాండ్




**రామడుగు, ఆగస్టు 30 (ప్రజాతీర్పు ప్రతినిధి)**

రామడుగు మండలంలోని గుండి, గోపాల్‌రావుపేట గ్రామాలు గుండి రెవెన్యూ పరిధిలోనే ఉన్నప్పటికీ గ్రామపంచాయతీల హద్దుల విషయంలో నెలకొన్న గందరగోళం గుండి గ్రామపంచాయతీకి తీవ్ర నష్టం కలిగిస్తోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏళ్ల తరబడి కొనసాగుతున్న ఈ సమస్యకు అధికారికంగా గెజిట్‌లో హద్దులు, సర్వే నంబర్లు పేర్కొన్నప్పటికీ క్షేత్రస్థాయిలో వాటిని అమలు చేయకపోవడంతో సమస్య మరింత జటిలంగా మారిందని వారు ఆరోపిస్తున్నారు. గుండి రెవెన్యూ పరిధిలోని భూములను గెజిట్ ప్రకారం పరిశీలిస్తే గోపాల్‌రావుపేట గ్రామానికి సంబంధించిన సర్వే నంబర్లు 54 నుండి466, 484, 624, 627, 725, 726, 789 నుంచి 805 వరకు, 812, 817, 819, 855 నుంచి 858 వరకు ఉన్నాయి. వీటితో పాటు గుండి గ్రామానికి 1 నుంచి 53, 467 నుంచి 483, 485 నుంచి 623, 625, 626, 628 నుంచి 724, 727 నుంచి 778, 806 నుంచి 811, 813 నుంచి 816, 818, 820 నుంచి 854, 859 నుంచి 935 వరకు సర్వే నంబర్లు ఉన్నట్లు గెజిట్ వివరాలు స్పష్టం చేస్తున్నాయని గ్రామస్తులు చెబుతున్నారు. గెజిట్ ప్రకారం గుండి గ్రామపంచాయతీ పరిధిలోకి వచ్చే శివారు ప్రాంతాల్లో గోపాల్‌రావుపేట గ్రామపంచాయతీ ద్వారా ఇళ్ల నిర్మాణాలు, దుకాణాలు తదితర నిర్మాణాలకు అనుమతులు జారీ అవుతున్నాయని గుండి గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఆయా నిర్మాణాల ద్వారా రావాల్సిన పన్నులు, అనుమతి రుసుములు, ఇతర పంచాయతీ ఆదాయాలు గుండి గ్రామపంచాయతీకి దక్కకుండా పోతున్నాయని వారు పేర్కొంటున్నారు.

### గెజిట్ ఉన్నా అమలు ఏదీ?

గ్రామపంచాయతీల సరిహద్దులు, రెవెన్యూ సర్వే నంబర్ల విషయంలో స్పష్టత కోసం ప్రభుత్వం గెజిట్ ఏర్పాటు చేసినప్పటికీ అప్పటి పాలకవర్గ సభ్యులకు సైతం పూర్తి సమాచారం లేకపోవడంతో సమస్య క్రమంగా కొనసాగుతూ వచ్చిందని గ్రామస్తులు చెబుతున్నారు. ఫలితంగా గుండి గ్రామపంచాయతీకి సంబంధించిన శివారు ప్రాంతాల్లో ఇతర పంచాయతీ పేరుతో అనుమతులు, నిర్మాణాలు జరుగుతున్న పరిస్థితి ఏర్పడిందని అంటున్నారు. ఒకే రెవెన్యూ పరిధిలో ఉన్నంత మాత్రాన గ్రామపంచాయతీ హద్దులు కూడా ఒకటేనని భావించడం వల్లే ఈ సమస్య ఏర్పడిందని గ్రామస్తులు పేర్కొంటున్నారు. రెవెన్యూ పరిధి, గ్రామపంచాయతీ పరిధి, గెజిట్‌లో పేర్కొన్న సర్వే నంబర్లను సమగ్రంగా పరిశీలించి క్షేత్రస్థాయిలో హద్దులను ఖరారు చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందని వారు కోరుతున్నారు.

### పంచాయతీ ఆదాయానికి భారీ నష్టం

గుండి పంచాయతీ పరిధిలో ఉండాల్సిన ప్రాంతాల్లో ఇళ్లు, వ్యాపార సముదాయాలు, దుకాణాలు నిర్మిస్తున్నప్పటికీ వాటికి సంబంధించిన అనుమతులు ఇతర పంచాయతీ నుంచి పొందుతున్నట్లయితే గుండి గ్రామపంచాయతీకి దీర్ఘకాలంగా పన్నుల ఆదాయం కోల్పోయే పరిస్థితి ఏర్పడుతోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇది ఒక్క ఏడాది సమస్య కాదని, గత కొన్ని సంవత్సరాలుగా కొనసాగుతున్నందున ఇప్పటివరకు పంచాయతీకి ఎంత మేర ఆదాయ నష్టం వాటిల్లిందో అధికారులు సమగ్రంగా పరిశీలించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

### 513 సర్వే నంబర్లపై స్పష్టత అవసరం

గెజిట్ వివరాల ప్రకారం గుండి రెవెన్యూ పరిధిలో గుండి గ్రామానికి 483 సర్వే నంబర్లు, గోపాల్‌రావుపేట గ్రామానికి 30 సర్వే నంబర్లు ఉన్నట్లు గ్రామస్తులు చెబుతున్నారు. మొత్తం 513 సర్వే నంబర్లను రెవెన్యూ అధికారులు, పంచాయతీ అధికారులు సంయుక్తంగా పరిశీలించి, ఏ సర్వే నంబర్ ఏ గ్రామపంచాయతీ పరిధిలో ఉందో క్షేత్రస్థాయిలో స్పష్టంగా గుర్తించాలని కోరుతున్నారు.

### తక్షణమే సర్వే చేసి హద్దులు నిర్ణయించాలి

ఇప్పటికైనా రెవెన్యూ, పంచాయతీరాజ్ అధికారులు సంయుక్తంగా ప్రత్యేక సర్వే నిర్వహించి, గెజిట్‌లో పేర్కొన్న సర్వే నంబర్ల ఆధారంగా గుండి, గోపాల్‌రావుపేట గ్రామపంచాయతీల సరిహద్దులను క్షేత్రస్థాయిలో గుర్తించాలని గ్రామస్తులు కోరుతున్నారు. అవసరమైతే హద్దులను గుర్తించేలా రికార్డుల్లో నమోదు చేసి, రెండు గ్రామపంచాయతీలకు స్పష్టమైన మ్యాప్, సరిహద్దు రాళ్లు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అలాగే గెజిట్ ప్రకారం గుండి పంచాయతీ పరిధిలో ఉన్న ప్రాంతాల్లో గతంలో జారీ చేసిన నిర్మాణ అనుమతులు, ప్రస్తుతం కొనసాగుతున్న నిర్మాణాలు, వసూలు చేసిన పన్నులు, అనుమతి రుసుములను కూడా అధికారులు పరిశీలించాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఏ గ్రామానికి సంబంధించిన ఆదాయం ఆ గ్రామపంచాయతీకే చేరేలా స్పష్టమైన విధానం అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఏళ్ల తరబడి పరిష్కారం కోసం ఎదురుచూస్తున్న ఈ సమస్యపై ఇకనైనా అధికారులు నిర్లక్ష్యం వీడి స్పందించాలని, గెజిట్‌ను ఆధారంగా తీసుకుని గుండి గ్రామపంచాయతీ హక్కులు, హద్దులను తక్షణమే నిర్ణయించి ఇరు గ్రామాల మధ్య ఎలాంటి వివాదాలకు తావులేకుండా చర్యలు చేపట్టాలని గుండి గ్రామస్తులు కోరుతున్నారు. మరి రెవెన్యూ అధికారులు ఇకనైనా గెజిట్ ప్రకారం ఇరుగు గ్రామాల హద్దులను నిర్ణయిస్తారో లేదో చూడాలి మరి.

# బీజేపీ జెండా గద్దె కూల్చివేతపై గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఆగ్రహం

- దమ్ముంటే రాజకీయంగా ఎదుర్కోవాలి.. గూండాగిరితో కాదు.

**నర్సంపేట టౌన్ ఆగస్టు 30 ప్రజా తీర్పు ప్రతినిధి**



నల్లబెల్లి మండలం ముచ్చింపుల గ్రామంలో భారతీయ జనతా పార్టీ జెండా గద్దెను గుర్తుతెలియని వ్యక్తులు కూల్చివేసిన ఘటనను బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. కూల్చివేసిన బీజేపీ జెండా గద్దెను సందర్శించిన ఆయన, ఘటన జరిగిన ప్రదేశాన్ని పరిశీలించి పార్టీ నాయకులు, కార్యకర్తల నుంచి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీజేపీ జెండా గద్దెను కూల్చివేయడం ఒక సాధారణ ఘటనగా భావించవద్దని, ఇది ప్రజాస్వామ్యంపై జరిగిన దాడిగా భావిస్తున్నామని అన్నారు. బీజేపీ పార్టీ ఎదుగుదలను ఓర్చుకోలేక రాజకీయంగా బీజేపీని ఎదుర్కొనే ధైర్యం లేని కొందరు వ్యక్తులు చీకటి మాటున ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడటం వారి పిరికితనానికి నిదర్శనమని మండిపడ్డారు. "దమ్ముంటే ప్రజల మధ్యకు వచ్చి రాజకీయంగా ఎదుర్కోండి.. మా కార్యకర్తల జోలికి వచ్చి, మా పార్టీ జెండాలను అవమానిస్తే మాత్రం బీజేపీ కార్యకర్తలు చూస్తూ ఊరుకోరు. చట్టాన్ని గౌరవిస్తూ ప్రజాస్వామ్య పద్ధతిలోనే సమాధానం చెబుతాం" అని హెచ్చరించారు. గతంలో కూడా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఫ్లెక్సీని చింపివేసిన ఘటన చోటుచేసుకుందని, ఇప్పుడు మరోసారి బీజేపీ జెండా గద్దెను కూల్చివేయడం చూస్తుంటే ఒకే వర్గం నుంచి పదేపదే ఇలాంటి చర్యలు జరుగుతున్నాయనే అనుమానాలు కలుగుతున్నాయని అన్నారు. ఈ ఘటనపై పోలీసులు సమగ్ర విచారణ చేపట్టి దోషులను గుర్తించి, ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీజేపీ జెండాను కూల్చివేయగలరేమో కానీ బీజేపీ కార్యకర్తల ఆత్మవిశ్వాసాన్ని మాత్రం కూల్చలేరు. ఒక్క గద్దె కూల్చితే వంద గద్దెలు నిర్మిస్తాం ఒక్క జెండాను దింపితే వంద జెండాలు ఎగురవేస్తాం బీజేపీ పోరాటం ఆగదు కార్యకర్తల అడుగు వెనక్కి తగ్గదన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు తడుక వినయ్ గౌడ్ మండల ఉపాధ్యక్షులు బత్తిని కుమారస్వామి , గుర్రపు నరేష్ ,కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బచ్చు వెంకటేశ్వర్ రావు ,ముచ్చింపుల గ్రామ పార్టీ అధ్యక్షులు ధర్మారం క్రాంతికుమార్ , ప్రధాన కార్యదర్శి బత్తిని మల్లికార్జున్ , సీనియర్ నాయకులు కక్కెర్ల సమ్మయ్య ,సురేష్ దొమ్మటి బచ్చయ్య ,ఇరుగోని లింగయ్య ,కొత్తపల్లి మధుకర్ ,శీలం ప్రవీణ్ , పులి పవన్ తో పాటు పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

**నర్సంపేట టౌన్ ఆగస్టు 30 ప్రజా తీర్పు ప్రతినిధి**

నర్సంపేట్ గిర్నిబావి జి ఆర్ బి కన్వెన్షన్ లో మాజీ సొసైటీ వైస్ చైర్మన్ పాలాయి రవికుమార్. సునీత కుమారుడు మనోజ్ కుమార్ -సుజిత వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన లిఎమ్మెల్యే దొంతి మాధవ్ రెడ్డి టి పి సి సి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు బొంపల్లి దేవేందర్ రావు మార్కెట్ చైర్మన్ హరీష్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్. జిల్లా ప్రధాన కార్యదర్శి బక్కి అశోక్ మండల ప్రెసిడెంట్ లావుడియా తిరుమల్ సొసైటీ చైర్మన్. మాదాటి శ్రీనివాస్. ఆవుల శ్రీనివాస్ పట్టణ అధ్యక్షులు ఈదునూరి సాయికృష్ణ సొసైటీ డైరెక్టర్ కె.వి సుబ్బారెడ్డి మాజీ సొసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి నర్సంపేట్ కోర్ట్ ఏ జి పి బండి శివ కుమార్ మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి వరంగల్ జిల్లా ఎన్ ఎస్ యు ఐ (ఔ) అధ్యక్షులు బోడ శ్రీకాంత్ నాయక్ నెక్కొండ మండల సోషల్ మీడియా కన్వీనర్ రావుల తిరుపతిరెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా నూతన ఐరన్ & హార్డ్‌వేర్ దుకాణం ప్రారంభోత్సవం

- నర్సంపేటలో జుర్రు రాజు నూతన వ్యాపార సంస్థకు శ్రీకారం

**నర్సంపేట టౌన్ ఆగస్టు 30 ప్రజా తీర్పు ప్రతినిధి**

నర్సంపేట: మల్లంపల్లి రోడ్డులో 3వ వార్డు మాజీ కౌన్సిలర్, ప్రొప్రైటర్ జుర్రు రాజు నూతనంగా ఏర్పాటు చేసిన ఐరన్ అండ్ హార్డ్‌వేర్ దుకాణం ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ నూతన దుకాణాన్ని డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారులి. ఈ సందర్భంగా దుకాణ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేసి, వ్యాపార రంగంలో మంచి అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి నా కుటుంబ సభ్యులు మరియు నా ఆత్మ మిత్రులు ప్రముఖులు, వ్యాపారవేత్తలు, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు హాజరై గ్రాండ్ ఓపెనింగ్ చేసి జుర్రు రాజు ని అభినందించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు.



## రాజ్యాంగం చదివితేనే హక్కుల కోసం ధైర్యంగా పోరాటం: నత్తి మైసయ్య పిలుపు.

- 393 వారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు జ్ఞానమాల.
- రాజ్యాంగం చదివితేనే ప్రభుత్వాలను ప్రశ్నించే ధైర్యం: నత్తి మైసయ్య.
- 7ఏళ్ల బాలుడి స్ఫూర్తి... రాజ్యాంగంతోనే పోరాటం!
- హక్కులు తెలుసుకుంటేనే పోరాటం సాధ్యం:
- ప్రజా సమస్యలపై మౌనం కాదు... రాజ్యాంగంతో పోరాటం!.

**మేడిపల్లి, ఆగస్టు 30. ( ప్రజాతీర్పు )**

మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్‌లో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి 393వ ఆదివారం జ్ఞానమాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య కార్యక్రమానికి నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా నత్తి మైసయ్య మాట్లాడుతూ---భారత రాజ్యాంగాన్ని పూర్తిగా చదివినప్పుడే మనకు ఉన్న హక్కులు, విధులు స్పష్టంగా అవగతమవుతాయని తెలిపారు. రాజ్యాంగంపై అవగాహన ఉన్నప్పుడే ప్రజలు తమ సమస్యలపై ధైర్యంగా పోరాడగలరని, ప్రభుత్వాలను ప్రశ్నించే స్థాయికి ఎదగగలరని పేర్కొన్నారు. బీహార్‌లో జరిగిన బిపిఎస్సి పేపర్ లీక్ ఘటన నేపథ్యంలో పాట్నాలో జరిగిన నిరసనలో పాల్గొన్న ఏడేళ్ల బాలుడు చూపిన ధైర్యాన్ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. వందలాది పోలీసుల మధ్య బెదరకుండా రాజ్యాంగ హక్కుల గురించి ధైర్యంగా మాట్లాడిన ఆ బాలుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమయ్యాడని అన్నారు. ప్రజా సమస్యలపై ప్రతి ఒక్కరూ ప్రశ్నించాల్సిన బాధ్యత ఉందని, రాజ్యాంగం చదివి అవగాహన పెంచుకోవడం సమాజ అభివృద్ధికి అవసరమని నత్తి మైసయ్య స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో భూ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుగ్గ మైసయ్య, ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇటుకల రవీందర్, రాపోలు వెంకటేష్, గరుగుల యాకయ్య, చిల్ల అంజయ్య, జి. కొండయ్య, జడ శ్రీనివాస్, మాలాద్రి, వి. రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జమ్ముకశ్మీర్‌లో ఉగ్రవాదుల కొత్త వ్యూహం

సాధారణ సోషల్ మీడియా ప్లాట్‌ఫారాలపై నిఘా నుంచి తప్పించుకుంటూ, జమ్ముకశ్మీర్‌లోని రిక్రూట్‌లతో సంభాషించడానికి ఉగ్రవాద సంస్థలు, పాకిస్తాన్‌కు చెందిన హ్యాండ్లర్లు లైవ్ చాట్ సదుపాయం కలిగిన పోర్నోగ్రఫీ వెబ్‌సైట్లు, ప్రత్యేక ఎన్‌క్రిప్టెడ్ అప్లికేషన్లను ఉపయోగిస్తున్నారని భద్రతా అధికారులు తెలిపారు. కొన్ని పోర్నోగ్రఫీ వెబ్‌సైట్లు సమీపంలోని వ్యక్తులను లేదా డేటింగ్ కోసం వ్యక్తులను కనుగొనేందుకు రియల్‌టైమ్ చాట్ ఫీచర్లను అందిస్తున్నాయి. రిక్రూట్‌లలో మాట్లాడటానికి, వారికి ఆదేశాలు జారీ చేయడానికి, కార్యకలాపాలను సమన్వయం చేయడానికి ఉగ్రవాద హ్యాండ్లర్లు ఈ సదుపాయాలను వాడుతున్నారు. ఎన్‌క్రిప్టెడ్ రిలే నెట్‌వర్క్‌ల ద్వారా డేటా ట్రాఫిక్‌ను మళ్లించి, వినియోగదారులను గుర్తించడాన్ని కష్టతరం చేసే కొన్ని 'కోటెక్స్', కొనియన్ వంటి టోర్ ఆధారిత మెసేజింగ్ యాప్‌లను భద్రతా సంస్థలు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నాయి. భారతదేశంలో కొన్ని ఏపీకే ఫైల్స్ యాక్సెస్‌ను ఇప్పటికే నియంత్రించారు.



## శ్రీనివాస గార్డెన్స్ ప్రారంభత్సవం

హాజరైన మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య
మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) ఆగస్టు 30**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామపంచాయతీ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీనివాస గార్డెన్స్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన బెల్లంపల్లి బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య కాంగ్రెస్ మున్సిపల్ చైర్మన్ దావ స్వాతి రమేష్ బాబు యజమానులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గార్డెన్స్ నిర్వాహకులు మరింత అభివృద్ధి సాధించి, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీల ప్రజాప్రతినిధులు,మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## బోనమెత్తిన మాసాయిపేట్ మండల కేంద్రంలో అంగరంగ వైభవంగా శ్రీశ్రీశ్రీ ఉజ్జయిని మహంకాళి బోనాల జాతర

హాజరైన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రెడ్డి ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి
వివిధ పార్టీ నాయకులు

**(వంజరపు) ఎల్లం ప్రజా తీర్పు ప్రతినిధి మాసాయిపేట్ ) ఆగస్టు 30**



మెదక్ జిల్లా మాసాయిపేట మండల కేంద్రంలో అంగరంగ వైభవంగా బోనాల పండుగ అత్యంత భకి శ్రద్ధలతో ప్రశాంతమైన వాతావంణంలో ఆడబిడ్డలు గోడ మెత్తగా యువకులు గ్రామ పెద్దలు ఉత్సాహంగా పాల్గొన్నారు. పశుపతాదులు తల్లి బిడ్డ క్షేమంగా ఉండాలని ఊరు జలకలతో సకాలవర్షంలో వర్షాలు కురవాలని గ్రామదేవతలకు శ్రీశ్రీ శ్రీ ఉజ్జయిని మహంకాళి మాత దేవాలయం వద్ద బోనాలు సమర్పించి ముక్కులు తీర్చుకున్నారు. నూతన పాలకవర్గం మునుపే ఎన్నడూ లేనివిధంగా సమస్యలు పరిష్కారం చేస్తూ సమర్థవంతంగా పనిచేసేందుకు తల్లి కృప మరియు శక్తి కావాలని ఇవ్వాలని గ్రామ సర్పంచ్ పాలకవర్గం తన మొక్కులు తీర్చుకున్నారు. ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, మరియు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అవుల రాజు రెడ్డి స్వగ్రామం బోనాల పండుగ జరగడంతో దగ్గరుండి తల్లికి మొక్కులు తీర్చుకున్నారు రాబోవు కాలం మాసాయిపేటలో అంతా మంచే జరగాలని ఎమ్మెల్యే చింత లక్ష్మారెడ్డి తల్లికి పట్టు వస్త్రాలు సమర్పించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణారెడ్డి ఉపసర్పంచ్ పసుల వెంకటేశం పాలకవర్గం వార్డ్ మెంబర్స్ ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ఆవుల రాజిరెడ్డి గ్రామ యువత వివిధ పార్టీ నాయకులు మరియు బంధువులు మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## అంబారిపేటలో యదేచ్ఛగా అక్రమ మట్టి దందా

- ముడుపులు ఇస్తున్నం మమ్మల్ని ఆపేదెవరంటున్న మట్టి మాఫియా

**( ఎలుక భగవాన్ యాదవ్,ప్రజాతీర్పు, ఎండపల్లి) ఆగస్టు 30:**



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని అంబారిపేట గ్రామంలో అక్రమ మట్టి దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతుంది. గ్రామ శివారులోని ఎన్నం గుట్ట నుండి రాష్ట్ర రహదారి 7 పై అంబారిపేట బస్టాండ్ మీదుగా గ్రామంలోకి జనసంద్రోహం మధ్య యదేచ్ఛగా అనుమతులు లేని అక్రమ మట్టి రవాణా కొనసాగుతుంది. ఆదివారం సెలవు దినం కావడంతో అక్రమ రవాణాకు అడ్డు అదుపు లేకుండా పోయింది. పని దినాల్లో సైతం అంబారిపేటలో అక్రమ మట్టి దందా కొనసాగుతున్నట్టు సమాచారం. మేము ముడుపులు ఇస్తున్నాం మమ్మల్ని ఆపేదెవరంటు ఒక్కో ట్రిప్పు మట్టికి సామాన్యుని దగ్గర అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నట్లుగా వినికిడి. ధనార్జనే ధ్యేయంగా ఇందిరమ్మ ఇళ్ల పేరిట అక్రమంగా అధిక ధరకు మట్టిని విక్రయిస్తూ సామాన్యుని నడ్డి విరుస్తున్నారని గ్రామస్తులంతా ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఇందిరమ్మ ఇళ్లకు మాత్రమే మట్టి సరఫరా చేసి, అక్రమ మట్టి దందాకు అడ్డుకట్ట వేసి సామాన్యులను ఆదుకోవాలని అంబారిపేట గ్రామస్తులంతా కోరుతున్నారు.

## శ్రీనివాస గార్డెన్స్ ప్రారంభోత్సవానికి హాజరైన కాంగ్రెస్ సీనియర్ నాయకులు

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) ఆగస్టు 30**



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామపంచాయతీ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీనివాస గార్డెన్స్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన ఎండి నాయిమ్ బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతరాజుల శ్రీనివాస్, మత్తమరి శ్రీనివాస్, యజమానులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గార్డెన్స్ నిర్వాహకులు మరింత అభివృద్ధి సాధించి, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని,ఆకాంక్షించారు. శ్రీనివాస గార్డెన్స్ యజమానులు మరిన్ని విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము.

# క్లస్టర్-4 విభాగంలో సూర్యాపేట జిల్లా పోలీసు శాఖకు రాష్ట్రస్థాయిలో ప్రథమ ర్యాంక్.

- ప్రశంసా పత్రం అందించి ఎస్పీ నరసింహ ఐపీఎస్ గారిని, జిల్లా పోలీస్ ను అభినందించిన రాష్ట్ర డిజిపి సి.వి ఆనంద్ ఐపీఎస్.బి
- ఎస్పీ నరసింహ ఐపీఎస్ సేవలకు గుర్తింపు.
- ప్రశంసా పత్రాన్ని అందజేసిన రాష్ట్ర డిజిపి సి.వి. ఆనంద్, ఐపీఎస్

**(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) ఆగస్టు 30**



సూర్యాపేట జిల్లా పోలీసు శాఖ శాంతిభద్రతల పరిరక్షణతో పాటు పనితీరులో రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానంలో నిలిచింది. క్లస్టర్-4 విభాగంలో జిల్లా సాధించిన సమగ్ర పనితీరును (ఓవరాల్ పర్ఫార్మెన్స్) గుర్తించి, జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ గారికి రాష్ట్ర డిజిపి శ్రీ సి.వి. ఆనంద్, ఐపీఎస్ గారు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. మొత్తం 8 కీలక పనితీరు సూచికల ఆధారంగా ఈ ర్యాంకింగ్ కేటాయించారు,

1. చార్జ్‌షీట్ రేటు.
2. నేరాల గుర్తింపు రేటు.
3. శిక్షల శాతం.
4. సగటు దర్యాప్తు సమయం.
5. బాధితుల ఇంటి వద్ద కేసుల నమోదు.
6. ఈ-పెట్టీ కేసులు.
7. ఈ-చలాన్లు.
8. డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు.

విధి నిర్వహణలో చూపిన అంకితభావం, నైపుణ్యం మరియు విశిష్ట సేవలకు గాను జిల్లా పోలీసు సిబ్బందిని డిజిపి గారు ప్రత్యేకంగా అభినందించారు.

సాంకేతికతను సద్వినియోగం చేసుకుని జిల్లా ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామని ఎస్పీ నరసింహ ఐపీఎస్ అన్నారు. నేరాలను నిరోధిస్తూ పని చేస్తున్నాము, కేసుల దర్యాప్తు వేగంగా చేస్తున్నాము, బలమైన ఆధారాలు, సాక్ష్యాలను సేకరించి కోర్టుకు అందజేస్తున్నారు, కేసుల్లో నేరస్థులకు జైలు శిక్షలు పడుతున్నాయి అన్నారు.



# జీఓ 22-ఎ ను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయాలి

**హుస్నాబాద్ ఆగస్టు 30 రవీందర్ ప్రజా తీర్పు**

ప్రజల భూముల జోలికొస్తే బిజెపి చూస్తూ ఊరుకోదని బిజెపి మండల అధ్యక్షుడు పోలోజు సంతోష్ అన్నారు.మహాధర్నాకుచిగురుమామిడి మండలం నుంచి పెద్దఎత్తున పార్టీ శ్రేణులు తరలిరావాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీఓ నెం.22–ాను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బిజెపి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సిద్దిపేట ఆర్డీఓ కార్యాలయం వద్ద నిర్వహించనున్న మహాధర్నాను విజయవంతం చేయాలని కోరుతూ ఆదివారం చిగురుమామిడి మండల కేంద్రంలో బిజెపి అధ్యక్షుడు పోలోజు సంతోష్ అధ్యక్షతన సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో పాల్గొన్న బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మండల ప్రభారీ ఖమ్మం వేంకటేశం మాట్లాడుతూ ఆగస్టు 31 సోమవారం రోజున జరిగే బిజెపి ధర్నా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రాంచందర్ రావు,మెదక్,నిజామాబాద్ ఎంపీలు మాదవనేని రఘునందన్ రావు,ధర్మపురి అరవింద్ లు కూడా పాల్గొంటారన్నారు.సోమవారం ఉదయం 10:గం”నుండి మద్యాహ్నం 2: గంటల వరకు ధర్నా కొనసాగుతుందని,ప్రజల భూములపై ప్రభుత్వం ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటే బిజెపి చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు.రైతులు,సామాన్య ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా కష్టపడి సంపాదించుకున్న భూములపై అనిశ్చితి నెలకొల్పే విధానాలను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.ప్రజల హక్కులను కాపాడాల్సిన ప్రభుత్వం ప్రజల్లో ఆందోళన కలిగించే జీవోలను తీసుకురావడం దురదృష్టకరమని విమర్శించారు.జీఓ 22–ఎ విషయంలో ప్రభుత్వం తప్పు జరిగిందని సాక్షాత్తు రెవెన్యూశాఖ మంత్రి చెప్పినా కూడా ప్రభుత్వ మొండివైఖరి వీడి ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని అన్నారు.బిజెపి అధికారంలో ఉన్నా,ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల పక్షాన నిలబడే పార్టీ అన్నారు.ప్రజల భూములు హక్కులు ఆస్తుల పరిరక్షణ కోసం ఎంతటి పోరాటానికైనా బిజెపి సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు.జీఓ 22–ఎను రద్దు చేసే వరకు బిజెపి పోరాటం ఆగదని ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.సిద్దిపేట ఆర్డీఓ కార్యాలయం వద్ద జరిగే బిజెపి మహాధర్నాకు చిగురుమామిడి మండలం నుంచి నాయకులు, కార్యకర్తలు,ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి ప్రభుత్వానికి తమ నిరసనను తెలియజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి గుఱుకుల మధుసూదన్ రెడ్డి,బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడు అచ్చ రవీందర్,బిజెపి ఓబీసీ మోర్చ జిల్లా ఉపాధ్యక్షుడు కంది శంకర్,బిజెపి మండల కార్యదర్శి నడిగోట్టు కిరణ్,బిజెపి మండల కార్యవర్గ సభ్యుడు మామిడి రమేష్ తదితరులు ఉన్నారు.

# శిరీష మృతిపై నిజాలు నిగ్గు తేల్చాలి

- ఆదివాసి బిడ్డ బలికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి
- మాజీ గిరిజన ఎమ్మెల్యే తాటి

**అశ్వారావుపేట ఆగస్టు 30, (ప్రజా తీర్పు )**




నియోజవర్గ పరిధిలోని ములకలపల్లి మండలం చౌటుగూడెం గ్రామానికి చెందిన ఆదివాసి బిడ్డ శిరీష హైదరాబాద్ తుక్కుగూడలోని ప్రైవేట్ ఆసుపత్రిలో నర్సుగా పనిచేస్తూ అనుమానాస్పదంగా మృతి చెందిన ఘటన రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపుతోంది. ఉద్యోగం కోసం గూడెం వదిలి నగరానికి వెళ్లిన అమాయక గిరిజన యువతి శవమై తిరిగి రావడం ఆ కుటుంబంలోనే కాదు, ఆదివాసి సమాజం మొత్తంలో తీవ్ర ఆందోళన రేపుతోంది. ఇది సాధారణ మృతి కాదు, దీని వెనుక ఏదో మతలబు ఉందని గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పేద ఆదివాసి బిడ్డ ప్రాణానికి లెక్క లేదా? ప్రైవేట్ ఆసుపత్రుల్లో మహిళా సిబ్బందికి రక్షణ ఏది అని ప్రశ్నిస్తున్నారు. ఈ ఘటనపై మాజీ గిరిజన ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు ఒక ప్రకటన ద్వారా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శిరీష మృతిపై అనుమానాలకు తెరదించి వాస్తవాలను నిగ్గు తేల్చాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని ఆయన ఘాటుగా స్పందించారు. ఆసుపత్రి యాజమాన్యాన్ని గుప్పిట్లో పెట్టుకుని కేసును నీరుగార్చే ప్రయత్నం చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఘటనకు ముందు, తర్వాత జరిగిన ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా విచారించి, ఎవరు బాధ్యులైనా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. నర్సుగా సేవ చేయడానికి వెళితే శవంగా మార్చి పంపుతారా? ఇదేనా మహిళా భద్రత అని ఆయన ప్రభుత్వాన్ని నిలదీశారు. శిరీష కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయిందని, ఆ కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలిచి తక్షణ న్యాయం చేయాలని తాటి డిమాండ్ చేశారు. ఆదివాసి బిడ్డ చావుకు కారణమైన వారిని కాపాడే ప్రయత్నం చేస్తే, చౌటుగూడెం నుండి హైదరాబాద్ వరకు పోరాటం తప్పదని ఆయన హెచ్చరించారు. నిజాలు బయటకు రాకుంటే, ఆదివాసి గర్జనతో ప్రభుత్వమే ఉలిక్కిపడాల్సి వస్తుందని, శిరీషకు న్యాయం జరిగే వరకు నిద్రపోనివ్వమని తాటి ఘాటుగా వ్యాఖ్యానించారు.

# ఆటుపోట్లకు ఆస్కారం!

## మార్కెట్ పల్స్

దేశీయ స్టాక్ మార్కెట్లు గతకొద్ది వారాలుగా తీవ్ర ఒడిదుడుకులకు లోనవుతున్నాయి. అమెరికా, ఇజ్రాయెల్–ఇరాన్ యుద్ధంతో పశ్చిమాసియాలో నెలకొన్న సంక్షోభం ప్రభావం స్పష్టంగా కనిపిస్తున్నది. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు మళ్లీ విజృంభిస్తుండటంతో మదుపర్ల కొనుగోలు సెంటిమెంట్ బలహీనపడుతున్నది. ఈ క్రమంలోనే లాభనష్టాల మధ్య ఊగిసలాడుతూ.. అంతకుముందు వారం ముగింపుతో పోల్చితే గత వారం బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 276.32 పాయింట్లు లేదా 0.35 శాతం పడిపోయి 77,264.51 వద్ద నిలిచింది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ 76.35 పాయింట్లు లేదా 0.31 శాతం కోల్పోయి 24,175.65 దగ్గర స్థిరపడింది.ఈ నేపథ్యంలో ఈ వారం కూడా ఆటుపోట్లకు ఆస్కారం ఉందన్న అంచనాలు వినిపిస్తున్నాయి. హొర్ముజ్ జలసంధిలో వాణిజ్య నౌకల రవాణా, గ్లోబల్ మార్కెట్లలో ముడి చమురు ధరలు భారతీయ ఈక్విటీల కదలికలకు కీలకమని మెజారిటీ ఎక్స్‌పర్ట్స్ చెప్తున్నారు. ముఖ్యంగా హొర్ముజ్‌పై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వైఖరి కీలకమని చెప్పవచ్చు. అలాగే డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ, అంతర్జాతీయ మార్కెట్ల తీరుతెన్నులు, ఎల్ నినో సంబంధిత సమాచారం సైతం ప్రధానమే. మిడిల్ ఈస్ట్‌లో ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టే దిశగా అడుగులు పడితే.. మదుపర్లు కొనుగోళ్లకు పెద్దపీట వేసేందుకు ఆస్కారం ఉందని చెప్పవచ్చు. ఒకవేళ గల్ఫ్ దేశాల నడుమ సంక్షోభం ఛాయలు పెరిగితే మాత్రం బ్యాంకింగ్, ఆటో, ఆయిల్ షేర్లలో సెల్లింగ్ ప్రెషర్ కొనసాగవచ్చని అంటున్నారు. ఇక అమ్మకాల ఒత్తిడి కనిపిస్తే నిఫ్టీకి 24,000 పాయింట్ల స్థాయి కీలకమైనదనుకోవచ్చు. దీనికి దిగువన ముగిస్తే 23,800 పాయింట్ల స్థాయిని మద్దతుగా చెప్పుకోవచ్చని అత్యధిక నిపుణుల మాట.

# ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో పోలీస్

- శాంతి భద్రతల రక్షణకు అనుక్షణం కృషి
- సూర్యాపేట డిఎస్పీ ప్రసన్న కుమార్.

**(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) ఆగస్టు 30**



సెర్చ్ ఆపరేషన్ లో పాల్గొన్న సూర్యాపేట డివిజన్ డిఎస్పీ ప్రసన్న కుమార్, సూర్యాపేట రూరల్ సిఐ రాజశేఖర్, స్థానిక ఎస్ఐ లు మహేష్, సర్కిల్ ఎస్ఐ సహా 50 మంది పోలీసు సిబ్బంది. గ్రామంలోకి వచ్చే పోయే అన్ని మార్గాలను పోలీసు అధీనంలో ఉంచి గ్రామంలో ప్రతి ఇల్లు తనిఖీ చేసి భద్రత అంశాలు పర్యవేక్షణ చేశారు. అనుమానితుల గురించి తనిఖీ చేసి ఫింగర్ ప్రింట్ డివైస్ తో వెలి ముద్రలను పరిశీలించారు. సరైన అనుమతి పత్రాలు లేని 52 ద్విచక్ర వాహనాలు, 4 కార్లు సీజ్ చేశారు. ఈ సందర్భంగా డిఎస్పి ప్రసన్నకుమార్ స్థానిక గ్రామ ప్రజలతో మాట్లాడి సామాజిక అంశాల పట్ల భద్రత పరమైన చర్యల పట్ల అవగాహన కల్పించారు. వాహనాలకు అనుమతి పత్రాలు, నంబర్ ప్లేట్స్ లేకపోతే నేరాలు ప్రమాదాలు జరిగినప్పుడు గుర్తింపు కష్టమవుతుందని పోలీసు దర్యాప్తు ఇబ్బంది అవుతుందని. ప్రజల భద్రత కోసం రక్షణ కోసం పోలీస్ శాఖ ఎల్లప్పుడు కృషి చేస్తుందని నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటామని శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజల సహకారంతో ఆధునిక పోలీసింగ్ నిర్వహిస్తున్నామని అన్నారు. నేరాల నివారణలో ప్రజలు పోలీస్ తో భాగస్వామ్యం కావాలని గ్రామాలలో ఎక్కువ మొత్తంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. యువత ఆదర్శంగా ఉండాలని అన్నారు. కొత్త వారికి ఆశ్రయం ఇవ్వకూడదని అన్నారు. అనుమానం కలిగేలా ఎవరైనా వ్యక్తులు తారసపడిన అనుమానిత వ్యాపారాలు నిర్వహిస్తున్న పోలీసులకు సమాచారం ఇవ్వాలని 112 తెలియజేయాలని తెలిపారు. యువత వ్యసనాలకు దూరంగా ఉండాలని డ్రగ్స్ లాంటివి మన గ్రామంలో రాకుండా భావితరాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపైందని తెలిపారు. రోడ్డు ప్రమాదాల వల్ల ఎన్నో కుటుంబాలు చిన్న విన్నమవుతున్నాయని ప్రయాణ సమయంలో ముందస్తు జాగ్రత్తలు పాటిస్తూ ప్రయాణించాలని తెలిపారు. సైబర్ మోసాల వల్ల ఆర్థిక నష్టం జరుగుతుందని, అత్యాశకు పోయి వ్యక్తిగత వివరాలను అపరిచితులకు తెలియజేయడం వల్ల సైబర్ మోసాలకు గురవుతున్నారని అన్నారు.




# ఎస్ఎస్‌వైకి ఎన్నారైలు అర్హులేనా!

తమ కుమార్తెల చదువు, పెండ్లి వంటి భవిష్యత్తు ఖర్చుల కోసం తల్లిదండ్రులకు బాసటగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన పథకమే సుకన్య సమృద్ధి యోజన (ఎస్ఎస్‌వై). అయితే అందరికీ ఈ ఖాతాను తెరిచేందుకు వీల్లేదు. పిల్లల వయసు, ఖాతా నిర్వహణదారు నివాస హోదాకు సంబంధించి కొన్ని నిర్దిష్ట నిబంధనలున్నాయి మరి.

## ఎన్నారైల విషయంలో..

ప్రవాస భారతీయులు (ఎన్నారైలు) భారత్‌లో ఫిక్స్‌డ్ డిపాజిట్ (ఎఫ్‌డీ), నేషనల్ పెన్షన్ సిస్టమ్ (ఎన్‌పీఎస్), మ్యూచువల్ ఫండ్స్ తదితర వేదికల్లో పెట్టుబడుల్ని పెట్టుకోవచ్చు. అయినప్పటికీ ప్రతీ పథకానికి వారు అర్హులు కాదు. కొన్ని పెట్టుబడుల అర్హతకు సంబంధించి నిర్దిష్ట షరతులుంటాయి. అవి ఎన్నారైల భాగస్వామ్యాన్ని అనుమతించవు. భారతీయ తపాలా శాఖ (ఇండియా పోస్ట్) వెబ్‌సైట్ వివరాల ప్రకారం.. ఎస్ఎస్‌వైలో దేశంలో నివసిస్తున్న పౌరులకే పెట్టుబడి పెట్టేందుకు అవకాశం ఉన్నది. కాబట్టి ఎన్నారైలు ఎస్ఎస్‌వై ఖాతాను తెరువలేరు.

## ఇదీ సంగతి..

ఒకసారి ఎస్ఎస్‌వై ఖాతాను తెరిస్తే.. తొలి 15 ఏండ్లపాటు డిపాజిట్లుంటాయి. అయితే అమ్మాయి వయసు 21 ఏండ్లదాకే ఖాతా యాక్టివ్‌గా ఉంటుంది. ఆ తర్వాత పెట్టుబడులు ఆగినా.. దానిపై వడ్డీ ఆదాయం మాత్రం కొనసాగుతూనే ఉంటుంది. అమ్మాయికి 18 ఏండ్లు నిండితే తన ఉన్నత చదువుల నిమిత్తం పాక్షిక ఉపసంహరణలకు వీలుంటుంది. 21 ఏండ్లు దాటితే పూర్తిగా తీసుకోవచ్చు. ఒక ఆర్థిక సంవత్సరంలో కనీసం రూ.250, గరిష్ఠంగా రూ.1.5 లక్షలు ఇన్వెస్ట్ చేసుకోవచ్చు. ఈ స్కీమ్ వడ్డీరేటును ప్రతీ మూడు నెలలకోసారి కేంద్ర ప్రభుత్వం నిర్ణయిస్తుంది. ప్రస్తుత వార్షిక వడ్డీరేటు 8.2 శాతం. మెచ్యూరిటీ తీరిన పథకాల్లో మదుపర్లకు ఒకేసారి లేదా ఐదేండ్లపాటు వార్షిక వాయిదా పద్ధతుల్లో నగదు ఉపసంహరణలకు వీలుంటుంది. ఎస్ఎస్‌వై ఖాతాను తెరిచేటప్పుడు కచ్చితంగా సదరు అమ్మాయి భారత్‌లోనే నివసిస్తూ ఉండాలి. ఆడపిల్లల తరఫున తల్లి, తండ్రి లేదా చట్టబద్ధ సంరక్షకులు ఎవరైనాసరే ఖాతాను తెరువవచ్చును. ఖాతా తెరిచేనాటికి బాలిక వయసు 10 ఏండ్లలోపే ఉండాలి. పాత పన్ను విధానంలో ఎస్ఎస్‌వై పెట్టుబడులకు పన్ను మినహాయింపులున్నాయి. సెక్షన్ 80సీ కింద రూ.1.5 లక్షలదాకా మదుపర్లు పన్ను మినహాయింపులను పొందవచ్చు.



# అశ్వారావుపేటలో ఆగని పేకాట, కోడి పందాలు

- ప్రతిరోజూ మారుమూల అడివి ప్రాంతాల్లో జోరుగా జూదం
- అక్రమాలకు అడ్డాగా పేట

**అశ్వారావుపేట, ఆగస్టు 30, (ప్రజా తీర్పు):**



అశ్వారావుపేట మండలం రోజురోజుకూ అక్రమాలకు అడ్డాగా మారుతుండటం బాధాకరంగా ఉందని విద్యావంతులు సామాన్య ప్రజలు అసహన వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలో కాకుండా ప్రతిరోజూ ఏదో ఒక మారుమూల ప్రాంతంలో, దట్టమైన అడవి ప్రాంతంలో పేకాట, కోడి పందాలు జోరుగా సాగుతున్నాయి. పట్టపగలే లక్షల్లో చేతులు మారుతున్నా చూసీ చూడనట్లు వ్యవహరిస్తుండటంపై ప్రజల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పేరుకే అక్కడక్కడ దాడులు కానీ జూదరులతో దోస్తీనా అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ఇక పేకాట, కోడి పందాలకే కాకుండా అక్రమ మట్టి తవ్వకాలు, అక్రమ కలప రవాణాకు కూడా అశ్వారావుపేట కేరాఫ్ అడ్రస్ గా మారింది. రాత్రికి రాత్రే ట్రాక్టర్లు, లారీలు అడవి బాట పడుతున్నా అడ్డుకునే నాథుడే లేడనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. లారీల చప్పుడుకే నిద్రలేవని స్థితిలో ఉంటే, అక్రమాలను ఎలా అడ్డుకుంటారని జనం ఎద్దేవా చేస్తున్నారు. పేదలకు చెందాల్సిన సంపద కొందరి జేబుల్లోకి వెళ్తున్నా, కాపలా కాయాల్సిన వారే కళ్లు మూసుకున్నారా అని ప్రశ్నిస్తున్నారు. విశేషం ఏమిటంటే అక్రమ రవాణా మొత్తం అశ్వారావుపేట ప్రధాన రహదారిపై రాత్రి పగలు తేడా లేకుండా వేరు వేరు ప్రాంతాలకు రవాణా జరగటం

## ఆశ్చర్యానికి గురిచేస్తుంది

మారుమూల గ్రామాల్లో సైతం పోలీసుల నిఘా ఉంటేనే ఈ అక్రమాలకు అడ్డుకట్ట పడుతుందని ప్రజలు కోరుతున్నారు. కేవలం కాగితాలపై కేసులు కాకుండా, క్షేత్రస్థాయిలో దాడులు జరిగితేనే ఫలితం ఉంటుందని అంటున్నారు. ఖాకీల అడుగు అడవి బాట పట్టినప్పుడే, పేకాటరాయుళ్ల గుండెల్లో గుబులు మొదలవుతుందని, లేకుంటే అశ్వారావుపేట అక్రమాల పేటగానే మిగిలిపోతుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు నిద్రలేచి ప్రత్యేక నిఘా పెట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఏఐసిసి సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి

- ఇందిరమ్మ రాజ్యంలో పేదల సొంతింటి కళ నెరవేరుతుంది
- పేదల మొహంలో చిరునవ్వు చూడటమే మా ప్రజా ప్రభుత్వ ధ్యేయం
- ప్రభుత్వ పథకాల అమలుకు ఎవరికీ ఒక్క రూపాయి ఇవ్వాల్సిన అవసరం లేదు
- అర్హులైన లబ్ధిదారుల ఇంటికి సంక్షేమ ఫలాలు చేర్చే బాధ్యత నాది
- గ్రామంలో ఇల్లు లేని వారందరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

**(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) ఆగస్టు 30**





ఇండ్లు లేని ప్రతి నిరుపేదకు పక్కా ఇండ్లు కట్టించి ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యమని, అర్హులైన ప్రతీ ఒక్కరికి దశలవారీగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి గారు, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతు భాస్కర్ గారు తెలిపారు. ఆదివారం సూర్యాపేట పట్టణంలోని 11వ వార్డు(రాయిని గూడెం) లో జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి, మాజీ కౌన్సిలర్ ఎడ్ల గంగా భవాని వీరమల్లు యాదవ్ గారు, 11వ వార్డు అధ్యక్షుడు నంద్యాల మహేష్ రెడ్డి గార్లతో కలిసి ఉప్పునూతల మంగమ్మ, సందనబోయిన రేణుక గార్ల ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ పేదల సొంతింటి కలలను నిజం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేద ప్రజల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తోందన్నారు. ఎన్నో సంవత్సరాలుగా సొంతిల్లు లేక అద్దె ఇళ్లలో ఇబ్బందులు పడుతున్న పేద కుటుంబాలకు ఇప్పుడు ఇంద్రమ్మ ఇళ్ల పథకం ద్వారా గౌరవప్రదమైన జీవనం అందుతోందన్నారు. ఇల్లు అనేది ప్రతి కుటుంబానికి ఒక భద్రత, ఒక ఆత్మగౌరవం. ఆ గౌరవాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి పేద కుటుంబానికి అందించేందుకు కట్టుబడి ఉంది అని పేర్కొన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇళ్ల మంజూరు ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఇల్లు లేని నిరుపేదల జీవితాల్లో వెలుగు నింపుతున్నామని తెలిపారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి దశలవారీగా ఇళ్లు అందజేస్తూ సొంతింటి కలలను నిజం చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని స్పష్టం చేశారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాసంక్షేమ పథకాలు మహిళల ఆర్థిక సాధికారత కోసం మహాలక్ష్మి పథకం, రైతులకు రైతు భరోసా, ఉచిత విద్యుత్, గృహ వినియోగదారులకు 200 యూనిట్ల ఉచిత కరెంట్, రూ.500కే గ్యాస్ సిలిండర్, యువతకు ఉపాధి అవకాశాలు వంటి పథకాలు ప్రజల జీవితాల్లో మార్పు తీసుకువస్తున్నాయని అన్నారు. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా ప్రతి హామీని అమలు చేస్తున్నామని, పేదల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయమని సర్వోత్తమ్ రెడ్డి గారు స్పష్టం చేశారు. అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలు మరింత వేగంగా కొనసాగిస్తామని హామీ ఇచ్చారు.

# తొలి అడుగు ఘనంగా..

- థాయ్‌లాండ్‌పై భారత్ భారీ విజయం
- మెరిసిన షెఫాలీ, దీప్తి





దుబాయ్: మహిళల ఆసియా కప్‌ను భారత జట్టు భారీ విజయంతో ఆరంభించింది. టైటిల్ ఫేవరేట్లలో ఒకటిగా బరిలోకి దిగిన 'ఉమెన్ ఇన్ బ్లూ'.. బ్యాటింగ్‌లో తడబడినా బంతితో రెచ్చిపోయి థాయ్‌లాండ్‌పై 94 పరుగుల తేడాతో గెలిచింది. భారత్ నిర్దేశించిన 160 పరుగుల ఛేదనలో థాయ్.. 16.1 ఓవర్లలో 65 రన్స్‌కే ఆలౌటైంది. నాన్నాపాత్ (41) మినహా మిగిలిన బ్యాటర్లంతా తేలిపోయారు. భారత బౌలర్లలో దీప్తి (3/0) నందని (3/18) తలా మూడు వికెట్లు తీయగా శ్రీచరణి రెండు వికెట్లు పడగొట్టింది. మొదట షెఫాలీ వర్మ (36 బంతుల్లో 8 ఫోర్లు, 3 సిక్స్‌లతో 64) మెరుపులతో భారత్ నిర్ణీత ఓవర్లకు 9 వికెట్లు కోల్పోయి 159/9కే పరిమితమైంది. థాయ్ బౌలర్లలో లావోమి (3/26), సునిద (2/31) సంచలన బౌలింగ్‌తో ఉమెన్ ఇన్ బ్లూను దెబ్బకొట్టారు. షెఫాలీ కు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది.

### షెఫాలీ బాదుడు

ప్రత్యర్థి ఆహ్వానం మేరకు మొదట బ్యాటింగ్ చేసిన భారత్‌కు ఓపెనర్లు ఇన్నింగ్స్‌ను ధాటిగానే ప్రారంభించారు. తొలి ఓవర్లోనే మూడు ఫోర్లతో స్మృతి (19), మరుసటి ఓవర్లో రెండు బౌండరీలతో షెఫాలీ మెరుపు ఆరంభాన్నిచ్చారు. ఫనిత మాయ మూడో ఓవర్లో సిక్స్ కొట్టిన మంధాన.. తర్వాతి బంతికే రనౌట్‌గా నిష్క్రమించింది. తన కెరీర్‌లో తొలి టీ20 ఆడిన ప్రతీక (22)తో కలిసి షెఫాలీ దూకుడుగా ఆడింది. ఫోర్ల వర్షం కురిపించిన ఆమె.. సునిద 7వ ఓవర్లో 6,4తో అర్ధ శతకానికి చేరువైంది. లావోమి ఓవర్లో సిక్స్, సింగిల్‌తో టీ20ల్లో 19వ హాఫ్ సెంచరీని సాధించింది.కానీ మరుసటి బంతికే ప్రతీక క్లీన్‌బౌల్డ్ అవడంతో భారత్ రెండో వికెట్ కోల్పోయింది.

### పెవిలియన్‌కు క్యూ

11 ఓవర్లకు 107/2తో ఉన్న హర్మన్‌ప్రీత్ సేన 12వ ఓవర్ నుంచి తడబడింది. థిపచ వేసిన ఆ ఓవర్లో హర్మన్ ఔట్ అవగా 13వ ఓవర్లో లావోమి.. షెఫాలీతో పాటు రిచానూ పెవిలియన్‌కు పంపి షాకిచ్చింది. ఆ తర్వాత భారత్ కోలుకోలేదు. ఆదుకుంటారని అనుకున్న దీప్తి (5) రనౌట్ అవగా సునిద 17వ ఓవర్లో ఫల్మలి (13), ప్రేమ రావత్ (6) పనిపట్టింది. ఆఖర్లో క్రాంతి (15 నాటౌట్) మెరుపులతో భారత్ 150 పరుగుల మార్కును దాటింది. 29 పరుగులకు భారత్ చివరి 7 వికెట్లను కోల్పోవడం గమనార్హం.

### ఆ ఒక్కతే..

బంతితో భారత్‌ను కట్టడిచేసిన థాయ్‌లాండ్.. బ్యాట్‌తో ఆ మ్యాజిక్ ను చేయలేకపోయింది. ఇప్పుడిప్పుడే అంతర్జాతీయ క్రికెట్‌లో అడుగులు వేస్తున్న ఆ జట్టు అనుభవలేమి కారణంగా భారత బౌలింగ్‌ను దీటుగా ఎదుర్కోలేకపోయింది. వికెట్‌కీపర్ బ్యాటర్ నాన్నాపాత్ మాత్రమే రెండంకెల స్కోరును చేయగల్గింది. ఆమె తర్వాత జట్టులో అత్యుత్తమ స్కోరు 6గా నమోదవడం గమనార్హం.


### సంక్షిప్త స్కోర్లు

భారత్: 20 ఓవర్లకు 159/9 (షెఫాలీ 64, ప్రతీక 22, లావొమి 3/26, సునిద 2/31); థాయ్‌లాండ్: 10 ఓవర్లకు 65 ఆలౌట్ (నానాపట్ 41, లావొమి 6, దీప్తి 3/0, నందని 3/18)



## ఆనంద్ ఆల్‌రౌండ్ షో

తెలంగాణ డీజీపీగా ప్రమోట్ అయ్యాక తాను ఆడిన తొలి లీగ్ మ్యాచ్‌లో సీవీ ఆనంద్ ఆల్‌రౌండ్ షోతో అదరగొట్టారు. హెచ్‌సీఏ సీ-డివిజన్ వన్డే లీగ్ చాంపియన్‌షిప్‌లో భాగంగా హైదరాబాద్ డిస్ట్రిక్ట్‌తో జరిగిన మ్యాచ్‌లో సికింద్రాబాద్ క్లబ్ తరఫున ఓపెనర్‌గా బరిలోకి దిగిన ఆయన.. 82 బంతుల్లోనే 21 బౌండరీలు, 5 సిక్స్‌లతో 126 రన్స్ చేశారు. అనంతరం బంతితో 5 ఓవర్లు బౌలింగ్ చేసి వికెట్లేమీ తీయకున్నా 3 మెయిడిన్లు వేసి 8 పరుగులిచ్చారు. డీజీపీ ఆల్‌రౌండ్ షోతో సికింద్రాబాద్ జట్టు 95 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించింది.ప్రపంచ పటాలు పరిశీలించండి.



## పౌలిని శుభారంభం క్రెజికోవాకు షాక్

సీజన్ నాలుగో గ్రాండ్‌స్లామ్ యూఎస్ ఓపెన్‌లో ఇటలీ అమ్మాయి జాస్మిన్ పౌలిని శుభారంభం చేసింది. ఆదివారం లూయిస్ ఆర్మ్‌స్ట్రాంగ్ స్టేడియంలో జరిగిన మహిళల సింగిల్స్ తొలి పోరులో పౌలిని.. 6-3, 3-6, 6-4తో వెరోనిక ఎర్జావెక్ (స్లోవేనియా)ను ఓడించింది. మరో పోరులో రెండుసార్లు గ్రాండ్‌స్లామ్ చాంపియన్ బార్బొరా క్రెజికోవా (చెక్ రిపబ్లిక్)కు మొదటి రౌండ్‌లోనే షాక్ తగిలింది. అన్‌సీడెడ్ కమిల్లా రఖిమొవా (ఉక్రెయిన్).. 7-6 (7/4), 6-2తో క్రెజికోవాను ఓడించి రెండో రౌండ్‌కు దూసుకెళ్లింది.

## సౌత్ జోన్ బౌలర్ల విజృంభణ

### తొలి ఇన్నింగ్స్‌లో 195కే నార్త్ ఆలౌట్



దులీప్ ట్రోఫీలో భాగంగా ఆదివారం నుంచి మొదలైన సెమీస్ పోరులో తొలిరోజు సౌత్‌జోన్ బౌలర్లు చెలరేగారు. కర్ణాటక పేసర్ విద్వత్ కావేరప్ప (4/66) నాలుగు వికెట్లు పడగొట్టడంతో మొదట బ్యాటింగ్ చేసిన నార్త్‌జోన్.. 195 పరుగులకే కుప్పకూలింది. కావేరప్పతో పాటు కేరళ బౌలర్ నిధీశ్ (2/36), స్పిన్నర్ త్యాగరాజన్ (2/31) రాణించడంతో నార్త్ కోలుకలేకపోయింది. ఆ జట్టు బ్యాటర్లలో కమ్రాన్ ఇక్బాల్ (76) ఒక్కడే మెరుగ్గా ఆడాడు. అయితే ప్రత్యర్థిని తక్కువ స్కోరుకే పరిమితం చేసిన సౌత్.. తొలి రోజు ఆట ముగిసే సమయానికి రెండు వికెట్లు కోల్పోయి 40 రన్స్ చేసింది. జగదీశన్ (34 బ్యాటింగ్), కెప్టెన్ తిలక్ వర్మ (1 బ్యాటింగ్) క్రీజులో ఉన్నారు. సెంట్రల్, ఈస్ట్ జోన్ మధ్య జరుగుతున్న రెండో సెమీస్‌లో.. ఈస్ట్ బౌలర్లు రాణించడంతో రజత్ పటీదార్ సారథ్యంలోని సెంట్రల్ తొలి ఇన్నింగ్స్‌లో 266 రన్స్‌కు ఆలౌట్ అయిం ది. రింకూ సింగ్ (60), ఆర్యన్ జుయల్ (46) ఆ జట్టును ఆదుకున్నారు. ఈస్ట్ బౌలర్లలో అభిజిత్ (3/38), ముకేశ్ (3/56), మహ్మద్ షమీ (2/42) మెరిశారు.

## షకీల్ పోరాటం వృథా.. లార్డ్స్‌లో భారీ విజయంతో సిరీస్ పట్టేసిన ఇంగ్లండ్..!




లార్డ్స్ టెస్టులోనూ ఇంగ్లండ్ జయభేరి మోగించింది. పేసర్లు ఓలీ రాబిన్సన్(4-24), జోఫ్రా ఆర్చర్(2-73)లు విజృంభించగా 194 రన్స్ తేడాతో పాకిస్థాన్‌ను చిత్తు చేసింది ఆతిథ్య జట్టు. 389 పరుగుల భారీ ఛేదనలో షాద్ షకీల్(97) పోరాడినా.. మిడిలార్డర్ వైఫల్యం పాక్‌ను ముంచింది. టీ బ్రేక్ తర్వాత జోష్ టంగ్(3-46) ధాటికి ప్రత్యర్థి బ్యాటర్లు తోకముడిచారు. దాంతో, సిరీస్ సమం చేయాలనుకున్న పాక్ ఆశలు అడియాశలయ్యాయి. బెన్ స్టోక్స్ వీడ్కోలు తర్వాత తిరిగి పగ్గాలు చేపట్టిన జో రూట్ సారథిగా స్వదేశంలో తొలి టెస్టు సిరీస్ విజయం సాధించాడు. స్వదేశంలో పాకిస్థాన్‌తో జరుగుతున్న మూడు టెస్టుల సిరీస్‌లో ఇంగ్లండ్ పంజా విసిరింది. లార్డ్స్‌లో పేస్ త్రయం ఓలీ రాబిన్సన్(4-24), జోఫ్రా ఆర్చర్(2-73)లు వికెట్ల వేటతో పాక్ నడ్డివిరవగా నాలుగో రోజే మ్యాచ్‌ను ముగించింది. ఇంగ్లండ్‌ను 208కే ఆలౌట్ చేసిన పాక్.. 389 పరుగుల ఛేదనలో చతికిలపడింది. రెండో ఇన్నింగ్స్ ఆరంభంలోనే రాబిన్సన్ ధాటికి ఓపెనర్ అజాన్ అవైస్(6), అబ్దుల్లా షఫిక్(0)లు ఔటయ్యారు.

## ఇంగ్లండ్‌దే సిరీస్

స్వదేశంలో పాకిస్థాన్‌తో జరుగుతున్న మూడు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో భాగంగా మరో మ్యాచ్ మిగిలుండగానే ఇంగ్లండ్ 2-0తో సిరీస్‌ను దక్కించుకుంది. లార్డ్స్‌లో ఆదివారం ముగిసిన రెండో టెస్టులో ఆతిథ్య జట్టు నిర్దేశించిన 389 పరుగుల రికార్డు ఛేదనలో పాక్.. 50.5 ఓవర్లకు 194 రన్స్‌కే చేతులెత్తేసి 194 పరుగుల భారీ ఓటమిని మూటగట్టుకుంది. ఛేజింగ్‌లో 14 పరుగులకే 3 కీలక వికెట్లు కోల్పోయిన ఆ జట్టును సౌద్ షకీల్ (97) గట్టెక్కించే యత్నం చేసినా మిగిలిన బ్యాటర్లు తేలిపోయారు.

## చిత్రమైన డ్రస్‌లో అనుపమ పరమేశ్వరన్





## ఆస్కార్ నుంచి దీపికా పదుకొణెకు అరుదైన గుర్తింపు..

### 'యే జవానీ హై దీవానీ' సినిమాపై ప్రత్యేక పోస్ట్!

బాలీవుడ్ దర్శకుడు అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో రణ్‌బీర్ కపూర్, దీపికా పదుకొణె జంటగా నటించిన కల్ట్ హిట్ చిత్రం 'యే జవానీ హై దీవానీ' మరోసారి వార్తల్లో నిలిచింది. ఈ చిత్రంలో దీపికా పదుకొణె పోషించిన 'నైనా తల్వార్' పాత్రకు ఆస్కార్ అవార్డులను అందించే 'ది అకాడమీ' నుంచి ప్రత్యేక గుర్తింపు లభించింది. అకాడమీ అధికారిక ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో ఈ సినిమాలోని ఒక ప్రత్యేకమైన దృశ్యాన్ని పంచుకుంటూ మీ కళ్ల ముందే ఉన్న అందాన్ని ఆస్వాదించమని నైనా మనకు ఇస్తున్న చిన్న గుర్తు అంటూ క్యాప్షన్ జోడించింది. ఉదయపూర్‌లో అదితి వివాహ వేడుకకు ముందు వచ్చే సూర్యాస్తమయ దృశ్యాన్ని అకాడమీ షేర్ చేసింది. ఈ సీన్‌లో ఎప్పుడూ లైఫ్‌లో పరిగెత్తే బన్నీతో (రణ్‌బీర్ కపూర్), క్షణాన్ని ఆస్వాదించాలని, ప్రతిదీ అనుభవించడం సాధ్యం కాదని, కొన్నిసార్లు ఉన్న చోటే సంతోషంగా గడపడం ముఖ్యమని నైనా వివరిస్తుంది. సినిమాలోని ఈ భావోద్వేగ సన్నివేశం ప్రేక్షకుల మనసులను ఎంతగానో హత్తుకుంది. ఈ పోస్ట్ చూసిన అభిమానులు సోషల్ మీడియాలో తమ ఆనందాన్ని పంచుకుంటున్నారు. "ఈ సినిమా నా హృదయంలో ఎప్పటికీ ప్రత్యేకమే," అని ఒక అభిమాని అనగా, మరొకరు "ఎన్ని సినిమాలు చూసినా, 'యే జవానీ హై దీవానీ' మాత్రం ఎప్పటికీ ప్రత్యేకమే. ఏడాదికిసారైనా ఈ సినిమా చూస్తాను, ఇది ఇంటికి వెళ్లిన అనుభూతిని ఇస్తుంది," అని పేర్కొన్నారు. 2013లో విడుదలైన ఈ చిత్రానికి రణ్‌బీర్, దీపికాలతో పాటు ఆదిత్య రాయ్ కపూర్, కల్కి కోచ్లిన్ నటన, ప్రీతమ్ సంగీతం అప్పట్లో సంచలనం సృష్టించాయి.

## 'ఆదర్శకుటుంబం' కోసం క్లాసిక్ సాంగ్ రీమేక్?



తెలుగు ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్న సినిమాల్లో వెంకటేశ్, త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో రూపొందుతున్న 'ఆదర్శకుటుంబం: హౌస్ నెం 47' సినిమా ముందు వరుసలో ఉంటుంది. వెంకటేశ్ నటించిన నువ్వు నాకు నచ్చావ్, మల్లీశ్వరి చిత్రాలకు త్రివిక్రమ్ మాటలు రాశారు. ఆ సినిమాల విజయాల్లో వెంకటేశ్ నటన, త్రివిక్రమ్ రచన ప్రధాన పాత్రలు పోషించాయనడం అతిశయోక్తి కాదు. అప్పుడు వెంకటేశ్ సినిమాకి రచయితగా పనిచేసిన త్రివిక్రమ్.. ఇప్పుడు అదే వెంకటేశ్‌ని డైరెక్ట్ చేస్తున్నారు. దాంతో 'ఆదర్శకుటుంబం' సినిమాపై ఆడియన్స్‌లో అంచనాలు ఆకాశమంత ఏర్పడ్డాయి. అక్టోబర్ 2న గాంధీజయంతి కానుకగా సినిమా విడుదల కానున్నది.కొత్త సినిమాలను ఆన్‌లైన్‌లో స్ట్రీమ్ చేయడం ఇదిలావుంటే.. ఈ సినిమాకు సంబంధించిన ఓ అసక్తికరమైన వార్త ప్రస్తుతం ఫిల్మ్ వర్గాల్లో చక్కర్లు కొడుతున్నది. ఆ వివరాల్లోకెళ్తే.. వెంకటేశ్ చిత్ర విజయాల్లో 'కూలీ నెం 1' సినిమా ఒకటి. ఆ సినిమాలోని 'దండాలయ్యా.. ఉండ్రాళ్లయ్యా.. దయుంచయ్యా దేవా..' సాంగ్ ఎంత హిట్టో అందరికీ తెలిసిందే. వినాయకచవితి పందిళ్లలో నేటికీ ఈ పాట మారుమోగుతూనే ఉంది. ఆ పాటను ఈ సినిమా కోసం రీమేక్ చేస్తున్నట్టు తెలిసింది. ఇదే నిజమైతే.. సినిమాకు ఈ పాట ప్రత్యేక ఆకర్షణ కాకమానదు.క్లైమాక్స్, ఓ పాట మినహా ఈ సినిమా షూటింగ్ పూర్తయిందని టాక్. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఫ్యామిలీ ఎమోషన్స్ ప్రధానంగా సాగే ఈ సినిమాలో శ్రీనిధిశెట్టి కథానాయిక. నివేదా పేతురాజ్, యువిన, రాజ్ ప్రజ్వల్, రావురమేశ్, సత్య, బ్రహ్మాజీ ఇతర పాత్రధారులు. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఈచిత్రం రూపొందుతున్న విషయం తెలిసిందే.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020